WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం 26 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 208
పేజీలు: 08 | వెల: రూ.2:00



## పదవీవిరమణ తరవాత పదవులు స్వీకరించను

ప్రధాన న్యాయమూర్తి గవాయ్ స్పష్టీకరణ

ముంబై,జూలై25(సాక్ష్యం): పదవీవిరమణ అనంతరం తాను ఏ ప్రభుత్వ పదవినీ స్వీకరించబోనని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి పేర్కొన్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని తన స్వస్థలమైన దారాపూర్‌లో మిగతా 2 లో..



## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు- విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ మిగతా 2 లో..

## పునర్విభజనపై దాఖలైన పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేత



# డీలిమిటేషన్‌కు భిన్నంగా నిబంధనలు

- నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్
- ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే
- ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం
- పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,జూలై25(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే మిగతా 2 లో..



## ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు

వెల్లడించిన విదేశాంగ శాఖ

2021 నుండి 2025 మధ్య ప్రధాని మోడీ విదేశీ పర్యటనలు

న్యూఢిల్లీ,జూలై25(సాక్ష్యం): ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు మిగతా 3 లో..

## మాల్దీవులకు భారత్ అండ

రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం

ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,జూలై25(సాక్ష్యం): భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి మిగతా 2 లో..

## బీసీ రిజర్వేషన్లు తప్పుల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
- ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
- బీసీని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి



హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. మిగతా 3 లో..

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

సోమవారానికి ఉభయసభలు వాయిదా

రాజ్యసభ సభ్యుడిగా కమల్ ప్రమాణం



న్యూఢిల్లీ,జూలై25(సాక్ష్యం): పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు మిగతా 3 లో..



# మీ ఓటే తూటా..

## కాంగ్రెస్ బట్టలు విప్పాలి

- అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్
- ఒక్కోసారి రెమో.. మరోసారి రామ్‌లా కనిపిస్తాడు
- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14ఏళ్ల పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో కేటీఆర్



కామారెడ్డి,జూలై25(సాక్ష్యం): సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు ఢిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ మిగతా 2 లో..

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

28న జరపాలని సీఎం నిర్ణయం

హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని మిగతా 2 లో..

## ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా సీ హరికిరణ్, కరీంనగర్ ప్రత్యేక అధికారిగా సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ ప్రత్యేక అధికారిగా ఆర్ హన్మంతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మిగతా 2 లో..

## బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

- నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు
- హుస్సేన్ సాగర్‌లో పూర్తిస్థాయి నీటిమట్టం



హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా మిగతా 3 లో..

# సంపాదకీయం

## సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అనవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు. రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమీషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

మొదటిపేజీ తరువాయి..



ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది. మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేకాధికారిగా డీ దివ్యను నియమించింది. మహబూబ్‌నగర్ ప్రత్యేక అధికారిగా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారిగా శశాంక, మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఏ శరత్, ఖమ్మం ప్రత్యేకాధికారిగా కే సురేంద్రన్, హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఇలంబర్తికి బాధ్యతలు అప్పగించింది.

# డీలిమిటేషన్‌కు భిన్నంగా నిబంధనలు



మొదటిపేజీ తరువాయి..

వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది.


రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# మీ ఓటే తూటా..

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.



## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

మొదటిపేజీ తరువాయి..

అయ్యాయి. ఇప్పటికే భూములు కేటాయించలేదని ఆరోపణలు వచ్చాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. దీంతో పనుల్లో వేగం పుంజుకోనుంది. భూములను ఇచ్చేందుకు స్థానికులు వెనకాడడం కూడా ఓ కారణంగా చెప్పకోవాలి

## పదవీవిరమణ తరవాత పదవులు స్వీకరించను

మొదటిపేజీ తరువాయి..

జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన పదవీ విరమణ తర్వాత తాను ఏ ప్రభుత్వ పదవిని అంగీకరించకూడదని నిర్ణయించుకున్నాను. పదవీవిరమణ తర్వాత తనకు అధిక సమయం లభిస్తుంది. దారాపూర్, అమరావతి మరియు నాగ్‌పూర్‌లలో ఉండేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో జస్టిస్ బి.ఆర్.గవాయి పదవీ విరమణ చేయనున్నారు. గ్రామానికి చేరుకున్నజస్టిస్ బి.ఆర్.గవాయికి ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. తన తండ్రి, కేరళ, బీహార్‌ల మాజీ గవర్నర్ ఆర్.ఎస్.గవాయి స్మారక చిహ్నం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం దారాపూర్ వెళ్ళే మార్గంలో తన తండ్రి పేరు మీద నిర్మిస్తోన్న భారీ గేటు-కు శంకుస్థాపన చేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి జిల్లాలోని దర్యాపూర్ పట్టణంలో ఒక కోర్టు భవనాన్ని ప్రారంభించనున్నారు. అలాగే శనివారం అమరావతి జిల్లా సెషన్స్ కోర్టులో టి.ఆర్. గిల్డా మెమోరియల్ ఇ-లైబ్రరీని ప్రారంభించనున్నారు.

## మాల్దీవులకు భారత్ అండ

మొదటిపేజీ తరువాయి..

ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర



సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

మొదటిపేజీ తరువాయి..

పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన



వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్‌ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్‌ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది. నటుడు కమల్ హాసన్ సహా తమిళనాడు నుంచి కొత్తగా ఎన్నికైన నలుగురు రాజ్యసభ సభ్యులు శుక్రవారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన ఇతర ముగ్గురు ఎంపీలు రాజాతి, ఎస్ఆర్. శివలింగం, పి.విల్సన్. కమల్ హాసన్ ఎంఎన్ఎం పార్టీకి చెందినవారు కాగా, మిగిలిన ముగ్గురు డిఎంకెకి చెందినవారు. నలుగురు సభ్యులు తమిళంలో ప్రమాణస్వీకారం చేశారు. తమిళనాడుకు చెందిన ఆరుగురు సభ్యులు గురువారం తమ పదవీకాలం పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేశారు.

## ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

రూ.16 కోట్లు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో



లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

న్యూఢిల్లీ,జూలై25(సాక్ష్యం): అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు, యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఒటిటి ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉల్లు, ఎఎల్‌టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్-టైన్‌మెంట్, లుక్ ఎంటర్-టైన్‌మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్‌ఎక్స్ విఐపి, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, -ట్రైఫ్లిక్స్ వంటివాటిని నిషేధించారు.దేశంలో అశ్లీల కంటెంట్‌పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్‌ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్‌ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
ఏఆర్ఎం బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్ రైల్ నిలయం పక్కన, సికింద్రాబాద్-500 026
E MAIL : cb2752@canarabank.com,
PH : 040- 27725260, 27725259
అమ్మకపు నోటీసు

Ref: 2752/ARMB/SN/JSLVINFRA/25072025 CERSAI ID: 4200067745768 DT: 25.07.2025

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఇందుమూలముగా సాధారణ ప్రజలు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా మెస్సర్స్ శ్రీ జెఎస్ఎల్‌వి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్. ప్రాతినిధ్యం వహిస్తున్న దాని డైరెక్టర్లు శ్రీ మొహమ్మద్ షుజాఉద్దీన్ (డైరెక్టర్ & తనఖాదారు) మరియు శ్రీమతి కాకర్ల షమీ (డైరెక్టర్) నుండి కెనరా బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ బ్రాంచ్ వారికి చెల్లించాల్సిన రూ. 1,37,06,452.30/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఏడు లక్షల ఆరు వేల నాలుగు వందల యాభై రెండు మరియు ముప్పై పైసలు మాత్రమే) రాబట్టుకొనేందుకు కెనరా బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ ద్వారా నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం తీసుకోబడిన, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన 19-08-2025న అమ్మడం జరుగుతుంది.

వేలం తేదీ & సమయం : 19.08.2025, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు.
(అమ్మకం ముగిసే వరకు ఒక్కొక్కరికి 5 నిమిషాల వ్యవధి అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి/ఆస్తుల వివరాలు: ఫ్లాట్ నం. 301, మున్సిపల్ నం. 11-5-334/57డి/301 (పిటిఐ నం. 1071102766), 4వ అంతస్తు, "సనా ఛాయిస్ ఆర్కేడ్" మున్సిపల్ నం. 11-5-334, రెడ్‌హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500004 వద్ద 1490 చ.అడుగుల విస్తీర్ణం ఒక కారు పార్కింగ్‌తో సహా, అలాగే విభజింపబడని ల్యాండ్ షేర్ 50 చ.గజాలు లేదా 41.8 చ.మీటర్లు మరియు ప్రాపర్టీ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నం.302, పడమర: రెడ్‌హిల్స్ వాటర్ ట్యాంక్ శ్రీ మొహమ్మద్ షుజాఉద్దీన్ పేరున

రిజర్వ్ ధర రూ.78,08,000/- EMD రూ. 7,80,800/-
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌ను 18.08.2025న సా॥ 5.00 గం॥లు లేదా అంతకుముందు జమ చేయాలి

బ్యాంకుకు తెలిసినంతవరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు. అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు ఎన్‌కంబ్రెన్స్‌లు మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి స్వతంత్ర విచారణ చేయవలసి ఉంటుంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి లేదా ఏదైనా పని దినంలో కార్యాలయ వేళల్లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ARM బ్రాంచ్ కెనరా బ్యాంక్, ఫోన్ నంబర్ 040-27725259/27725260/83/85ను సంప్రదించవచ్చు.

వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (BAANKNET) మొబైల్ నంబర్ 8291220220 ను సంప్రదించండి
ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com వెబ్‌సైట్: www.baanknet.com
వేలం విధానం: ఇ-వేలం, వేలం స్థలం: ఆన్‌లైన్ (www.baanknet.com)
ఆస్తిని తనిఖీ చేసుకొనే తేదీ & సమయం: 18.08.2025న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య.

తేది: 25-07-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

PUBLIC NOTICE

We, RND Developers, have entered into a Registered Agreement of Sale (doc number 722/ 2020 dated 21.01.2020) with M/s Sensation Infracon Pvt. Ltd. for purchase of commercial Units (total 22,385 sq.ft. super built-up area with 566.676 sq. yds. undivided land share) on the 3rd floor (Food Court) of Sensation Bhoomika Mall & Multiplex, located at Survey Nos. 342/1 & 340/11, Narsingi Village, Gandipet Mandal, Despite repeated reminders & follow-ups, the builder has failed to complete the project or execute the Sale Deed. We have reason to believe the builder may attempt to sell, lease, or transfer the said property unlawfully.We hereby caution the public, banks, and all concerned NOT to enter into any transaction regarding this property. Any such dealings will be illegal and done at your own risk.

RND DEVELOPERS
Ph: 9393082312
Email: deepak2312@gmail.com
Date: 25.07.2025 | Place: Hyderabad

## బీసీ రిజర్వేషన్లు తప్పుల తడక

మొదటిపేజీ తరువాయి..

బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డీపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

మొదటిపేజీ తరువాయి..

కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు-సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న వరద ప్రవాహంతో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. బంజారా, కూకట్ పల్లి, బుల్కాపూర్ నాలాలనుంచి హుస్సేన్ సాగర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

## డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ ముందంజ

### ఆపరేషన్ సిందూర్‌లో వీటి సతత్తా చాటాయి
### ఎసోనియా దేశ రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్‌బాబును ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్‌లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ-, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

### విజిలెన్స్ సోదాల్లో బంగారం, నగదు పట్టివేత

భువనేశ్వర్,జూలై25(సాక్ష్యం): ఒడిశాలో మరో భారీ అవినీతి చేప పట్టుబడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నగదుతోపాటు- బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు , రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జైపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపూర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపూర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు-, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు- ఉన్నట్లు- తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53 ప్లాట్లు-, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు- రిజిస్టర్ అయినట్లు- గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

## ప్రధాని మోడీనే అవమానిస్తారా?

### పొన్నంనో.. మహేశ్ గౌడ్‌నో సీఎం చేస్తారా?
### సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీజేపీ అధ్యక్షుడు

హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని సిఎం మాట్లాడాలన్నారు. బిసి రిజర్వేషన్లపై తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం



చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు. నరేంద్ర మోడీ బిసి కాదని రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్వర్టడ్ అని రేవంత్ రెడ్డి కొత్త పదం సృష్టించారని రామచందర్ రావు ఎద్దేవ చేశారు.అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రానివారు తక్కువ కాదని వెల్లడించారు.

వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీ-ని ప్రకటిస్తుంది.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇచ్చిన సూచనల మేరకు పార్టీ నేతలు ఎక్కువ టూర్లు చేయాలని, కార్యకర్తల్ని కలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత సమస్యలు కుటుంబ సమస్యల వంటివే, వాటిని బయటకు తీసుకురావద్దు అన్నారు.

## సరిహద్దులో పేలిన ల్యాండ్ మైన్ పేలుడు ధాటికి జవాన్ మృతి

శ్రీనగర్,జూలై25(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్‌లో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వెంబడి ల్యాండ్‌మైన్ పేలింది. మందు పాతర పేలుడు ధాటికి ఒక భారత జవాన్ మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అధికారుల వివరాల ప్రకారం.. పూంచ్ జిల్లాలోని కృష్ణ ఘాటి ప్రాంతంలో శుక్రవారం (జూలై 24) రోజు మాదిరిగానే సైనికులు కుంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలోనే ఎప్పుడో అమర్చిన ల్యాండ్ మైన్ బ్లాస్ట్ అయ్యింది. పేలుడి తీవ్రతకు7 ఓఆ÷ు రెజిమెంట్‌కు చెందిన అగ్నివీర్ జవాన్ లలిత్ కుమార్ ప్రాణాలు కోల్పోగా జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ తో సహా మరో ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామని, చికిత్స కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం వారి హెల్త్ కండిషన్ నిలకడగానే ఉందని వెల్లడించారు.

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/ఎ,
ప్లాట్ నం.85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం. 040-27725283

డిమాండ్ నోటీసు [సెక్షన్ 13(2)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు. దిగువ తెలిపిన లోన్/క్రెడిట్ సౌకర్యాలు ఇక్కడ షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించిన ఆస్తులను సెక్యూర్డ్‌గా తనఖా పెట్టడం ద్వారా, మాకు అనుకూలంగా మీరు అందించిన సంబంధిత డాక్యుమెంట్‌లతో. మీరు అంగీకరించిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం మీ బాధ్యతలను డిశ్చార్జ్ చేయడంలో విఫలమైనందున, బ్యాంక్ రుణాన్ని నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించింది. అందువల్ల, సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మేము మీకు ఈ నోటీసును జారీ చేస్తున్నాము.

టు, రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు: 1) M/s ఫహీమ్ ప్లాస్టిక్స్ ఇం.నం. 11 13, రోడ్ నం 5, మున్సిపల్ పార్క్ ఎదురుగా హరిపురి కాలనీ సరూర్‌గర్, హైదరాబాద్, కె.వి. రంగారెడ్డి తెలంగాణ - 500035. (రుణగ్రహీతలు) (2) శ్రీమతి ఫహీం బేగం బేగం భర్త సయ్యద్ మోసిన్ 2 3 48 H 2, ఖుద్రి బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ - 500013. (యజమాని(లు)) 3) శ్రీ కందాల శ్రీకాంత్ తండ్రి కె లక్ష్మణ చారి బి 45 1, హరిపురి కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్ కె. వి. రంగారెడ్డితెలంగాణ- 500035. (గ్యారంటర్(లు))

బకాయి మొత్తం లయబిలిటీ : రూ. 83,26,676.28!- (రూపాయలు ఎనభై మూడు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల డెబ్బై ఆరు మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే). దానిపై వడ్డీతో సహా, భవిష్యత్తు వడ్డీ రేటుతో కలిపి వివరాలు. ఎన్‌పిఏ తేదీ:28/01/2025, డిమాండ్ నోటీసు తేదీ:23-05-2025

సెక్యూరిటీ స్థిరాస్తుల వివరాలు: 1. సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, మెదక్ జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా తూప్రాన్, తూప్రాన్ మండలం, జి.పి.ఘన్‌పూర్, ఎం.పి.తూప్రాన్, జెడ్.పి.మెదక్ ఘన్‌పూర్ గ్రామంలో సర్వే నంబర్లు: 779, 780, 797, 798, 800, నుండి 807, 810 నుండి 822 మరియు 823 వరకు, 178.0 చదరపు మీటర్లకు సమాన 213.0 చదరపు గజాల మొత్తం వైశాల్యం కలిగిన ఓపెన్ ప్లాట్ నెం.113 యొక్క మొత్తం స్థిరాస్తి, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.112, దక్షిణం: ప్లాట్ నం.114, తూర్పు: 50 అడుగుల వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.126. CERSAI ఆస్తి అస్సెట్ ఐడి: 200083799291, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400082020939.
2. సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, మెదక్ జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా తూప్రాన్, తూప్రాన్ మండలం, జి.పి.ఘన్‌పూర్, ఎం.పి.తూప్రాన్, జెడ్.పి.మెదక్ ఘన్‌పూర్ గ్రామంలో సర్వే నంబర్లు: 779, 780, 797, 798, 800, నుండి 807, 810 నుండి 822 మరియు 823 వరకు, 174.40 చదరపు మీటర్లకు సమాన 209.0 చదరపు గజాల మొత్తం వైశాల్యం కలిగిన ఓపెన్ ప్లాట్ నెం.99 యొక్క మొత్తం స్థిరాస్తి, సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం.100, దక్షిణం: ప్లాట్ నెం. 98, తూర్పు: ప్లాట్ నెం.80, పడమర: 50 అడుగుల వెడల్పు గల రోడ్డు.
CERSAI అస్సెట్ ఐడి: 200083799291, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400082020939. (టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ కందాల శ్రీకాంత్).

పైన పేర్కొన్న వ్యక్తులు, మీరు పైన పేర్కొన్న మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులతో పాటు, పైన పేర్కొన్న ఖర్చులను SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం, ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించడంలో విఫలమైతే ఈ నోటీసులో, మేము చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అన్ని లేదా ఏదైనా హక్కులను వినియోగించుకుంటాము. ఇంకా, మా ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్‌లో పేర్కొన్న ఏదైనా సురక్షిత ఆస్తులతో ఏ పద్ధతిలోనైనా వ్యవహరించకుండా మీరు దీని ద్వారా నిరోధించబడ్డారు. ఇది పేర్కొన్న చట్టం మరియు/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద మాకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై సెక్యూర్డ్ అసెట్స్‌ను రీడీమ్ చేయడానికి మీ దృష్టిని తీసుకురావడం జరిగింది. బ్రాంచ్ రికార్డ్‌లో మీకు చివరిగా తెలిసిన చిరునామా ప్రకారం రిజిస్టర్డ్ పోస్ట్ Ack ద్వారా కూడా మీకు డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 23-05-2025 సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# అభివృద్ధికి ఆకర్షితులే కాంగ్రెస్ పార్టీ లో చేరిక

### అందర్నీ కలుపుకొని ముందుకు పోవాలి ఎమ్మెల్యే:వేముల

చిట్యాల జూలై 25(సాక్ష్యం):
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో 50మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ





బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సూచించారు. కోనేటి ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరానని, 2వార్డులో కూడా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.పార్టీలో చేరినవారిలో కోనేటి ఎల్లమ్మ,కోనేటి సాయిరాం, ఇరిగదిన్ల గణేష్, ఎండి గౌస్ మాధగోని, నాగరాజు, కాటిసీను, ఉంద్రాతిఎల్లయ్య కోనేటి ముత్తయ్య, కోనేరు యాదయ్య కోనేటి శ్రీను హనుమంతు కృష్ణ నరసింహ తదితరులున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా నాయకులు పోకల దేవదాసు,పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరీ కృష్ణ, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, బెల్లి సత్తయ్య,ఎస్.కె ఇబ్రహీం, కోనేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై,బెల్టులు అందజేత

చిట్యాల జూలై 25(సాక్ష్యం):
చిట్యాల మండలం ఎలికట్టే, పిట్టంపల్లి,బోయగుబ్బ గ్రామల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల,ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టులను చిట్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు




జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అందరూ కలిసిమెలిసి ఉండడం కోసం లయన్స్ క్లబ్ సర్వీస్ ఆక్టివిటీస్ చేపడుతుందని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు భవిష్యత్తులో క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రేగుల గడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు పొన్నం లక్ష్మయ్యగౌడ్ జాయింట్ సెక్రటరీ పంతంగి కరుణాకర్ గౌడ్,గంగాపురం భాస్కర్,చంద్రయ్య,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్, శ్రీధర్,స్లివమ్మ, ఉపాధ్యాయులు జయంతి మాల, సికిందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీ దేవి రూపంలో శాంభవి మాత

చిట్యాల జూలై (సాక్ష్యం):
చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా శాంభవి దేవి ఆలయంలో అమ్మవారు భక్తులకు శాకాంభరి దేవిగా దర్శనం ఇవ్వడం జరిగింది.అమ్మవారిని కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం జరిగింది. శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయంలో భక్తులు తండోపతండాలుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.



# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

చౌటుప్పల్ జూలై 25 (సాక్ష్యం)
శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ



కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో, ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో శ్రీ భవాని అమ్మవారి కి మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దేవస్థానముకు విచ్చేసే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ..శ్రీ భవాని అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని స్పష్టం చేశారు.
ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు కలగడంతో పాటు చౌటుప్పల్ మున్సిపాలిటీ సైతం అభివృద్ధి బాటలో పయనిస్తుందని దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రావణమాసము మ3వ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు సమయపాలన పాటించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య , డాక్టర్ ఉజ్జిని మంజుల, ప్రధాన కార్యదర్శి, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళ సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, మహిళా సువర్ణ, అనూష, యామిని, పారిజాత, నిమ్మల ఆండాలు, గర్దాసు లక్ష్మి, బొబ్బిళ్ళ సుజాత, అయ్యాడపు రజిత, బొడ్డు నిర్మల ,ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, పార్శి నికిత, పార్శి శైలజ, బొబ్బిళ్ళ యశోద, వర్కాల స్వప్న, పబ్బు మౌనిక, సురోజు



భక్తులు చింతల విజయ లక్ష్మి, బత్తుల లత, సంద గళ్ళ విజయ, మునుకుంట్ల పద్మ, ఉప్పల కుసుమ, కొసనం అనురాధ, బొడ్డు నిర్మల ముటుకుల్లోజు నీరజ, దాడి పద్మ, కొంపల్లి లక్ష్మి, వనం మమత, శోభారాణి, గట్టు సక్కు భాయ్, పోలోజు జయశ్రీ, పోలోజువాణి, దాచేపల్లి లక్ష్మి, బద్ధం స్వప్న, కటకం సునీత, ముటుకులోజు విజయ, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# శాకాంబరి దేవి అవతారంలో కనకదుర్గ అమ్మవారు

### అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే వేముల దంపతుల ప్రత్యేక పూజలు

చిట్యాల, జులై 25(సాక్ష్యం):
చిట్యాలలోని కనకదుర్గ దేవాలయంలో శ్రావణమాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తొలి శుక్రవారం



సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు.ఆలయ ప్రధాన దౌలతాబాద్ వాసుదేవశర్మ అర్చకత్వంలో అభిషేకం నిర్వహించగా మహిళల అమ్మవారికి వడి బియ్యం పోశారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.శ్రావణం మాసం సందర్భంగా మహిమగల అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఈ మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించడం పట్ల ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఇతర డైరెక్టర్లను అభినందించారు.శాకంబారి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు అప్పులు చెల్లించుకుని అమ్మవారికి వడి బియ్యం పోశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, తేరటుపల్లి హనుమంతు, బొబ్బల పాండు రెడ్డి, పందిరి శ్రీనివాసులు, పందిరి రమేష్, బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, పుల్లెంల కోటయ్య, పంతంగి వెంకన్న, పాటి దివాకర్ రెడ్డి, జిగిని భిక్షం రెడ్డి, గురిజ జంగయ్య, దేశపాక రాజేష్, పాల శివ, కుక్కల మోహన్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి,వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు సహార్చకులు గోవింద మిశ్రా పాల్గొన్నారు.

# భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నల్లగొండ, జులై 25(సాక్ష్యం):
భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉ




ంచుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం లోని మహిళ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటి మాట్లాడారు.విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన, తదితర కారణాలవల్ల కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ,ఇది భావి తరాలకు దుష్పరిణామాల నిస్తాయని అన్నారు. అందువల్ల భావి పౌరులైన విద్యార్థులు స్థలాలు ఉన్న ప్రతి చోట మొక్కలు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీళ్లు పోస్తూ కాపాడాలన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని ,పరిస్థితులకు తగ్గట్టుగా స్పందించాలని,మహిళ దృఢంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించాలని, ఇందుకు చదువు ఒకటే మార్గం అని అన్నారు. నల్గొండ మహిళా డిగ్రీ కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,గత మార్చిలో



డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందని,బయోటెక్నాలజీ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతున్నదని తెలిపారు.కనగల్ తిప్పర్తి లలో జూనియర్ కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల స్థాయిలో మధ్యలో కళాశాల మాని వేసే వారినే కాకుండా ఇతరులు కూడా నేరుగా రామగిరి డిగ్రీ కళాశాలలో చేరవచ్చని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.


# కాటం గణేష్ నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే వేముల

చిట్యాల జులై 25 (సాక్ష్యం):
చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం కుమారుడు కాటం గణేష్ నీలిమల నిశ్చితార్థ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు పోకల దేవదాస్,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, చెరుకుపల్లి శ్రీశైలం,మల్లెబోయిన మల్లేశం తదితరులున్నారు.



# నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల అందజేత

చిట్యాల జూలై 25(సాక్ష్యం):
డీఎస్సీ 2024 ద్వారా చిట్యాల మండలంలో నియామకం కాబడిన 14 మంది ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు టి ఎస్ చిట్యాల మండల శాఖ అధ్యక్షులు కంచర కుంట్ల సుధాకర్ రెడ్డి



బహుకరించిన సర్వీస్ పుస్తకాలను మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ అందజేసారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తన సర్వీసు కాలంలో సర్వీసు పుస్తకం అత్యంత విలువైనదని మండల విద్యాధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల వట్టిమర్తి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జానకి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, వెంకటరెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాదం బిక్షపతి,జిల్లా కార్యదర్శులు రేబల్లె శరత్,గోలి స్లీవమ్మ,మిద్దెల శ్రీధర్,మండల కార్యవర్గ సభ్యులు నేలపట్ల సైదులు,బండ విజయకుమార్,ఉంగరాల కిరణ్ కుమార్,గరిసె అంజయ్య,చేపూరి దయాకర్,ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: యు ఎస్ పి సి

చిట్యాల జులై 25 (సాక్ష్యం:
ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని టీఎస్ టీఎఫ్ చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ అన్నారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి దశలవారి పోరాటంలో మొదటి దశగా ఎమ్మార్వోలకు వినతిపత్రాలు అందజేయడంలో భాగంగా శుక్రవారం నాడు చిట్యాల ఎమ్మార్వో జి కృష్ణ నాయక్ వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ ఉ



ద్యోగ ఉపాధ్యాయ ప్రభుత్వము అభాసు పాలు చేసేటటువంటి పరిస్థితి కనపడుతుందని జిఓ 317 వంటి ఆర్థికేతర సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క హెల్త్ కార్డ్స్ విషయంలో కూడా సరైన రీతీలో స్పందించలేదని బదిలీలు చేపట్టాలని టీచర్ల క్రమబద్ధీకరణ జీవో నెంబర్ 25 ను సవరిస్తూ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒకరు చెప్పిన ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని వీటితో పాటు మొత్తం 26 డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గడిగోటి సతీష్,కోశాధికారి తోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Yadala Satyanarayana Memorial Educational Society sponsored
ACE Engineering College
(Approved by AICTE, & Affiliated to JNTUH) aceenggcollege@gmail.com
Ankushapur (V), Ghatkesar (M), Medchal Malkajgiri Dist - 501 301. Ph: 9133308533
ADMISSION NOTIFICATION FOR 1st YR. B.TECH 2025-26 (Category-B/NRI/NRI Sponsored seats)

| Course | Civil | Mech | EEE | ECE | IT | CSE | CSD | CSM | CSO |
|---|---|---|---|---|---|---|---|---|---|
| INTAKE | 60 | 30 | 30 | 120 | 60 | 480 | 180 | 180 | 60 |
| B-Category | 18 | 09 | 09 | 36 | 18 | 144 | 54 | 54 | 18 |

Application form & instructions to candidates can be downloaded from www.aceec.ac.in or can be obtained from College Office on any working day from 10AM to 4.30PM on payment of a non-refundable fee of Rs. 5,000/- either in cash or D.D. Filled in application from should reach the office on or before 4.30 PM on 05/08/2025. This is Non- Minority Institution with a tuition fee of Rs. 1,10,000/-, (Final fees is subject to the outcome of the decision of Hon'ble High Court of TG in W.P.No.19935/25). Sd/-
Dt: 26-07-2025 General Secretary

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని,



అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హాఫీజ్ షాహిద్ హుస్సేన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పట్టణ పరిధిలో గల వెల్టూర్ గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ





కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుంది. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రవీణ. ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు నెరవేరుస్తుంది కాబట్టి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పడం జరిగింది వారి మాట కు కట్టుబడి ఇండ్లు ఇవ్వడం జరిగింది పేదవారు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలాగే కార్యకర్తలు సూచించడం జరిగింది. ఈరోజు నాడు ఇండ్ల పట్టాల పంపిణీ జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వెల్టూర్ గ్రామంలో లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ. నవీన్ యాదవ్. కొత్త గొల్ల ప్రభు. తొండ సామేలు. సయ్యద్ అఖిల్. మేతరి బాలయ్య. గొల్ల అంజయ్య. రాజు ఫయాజ్ హరి వెంకటేశం నీటి నరేష్ తలారి జైపాల్ గ్రామస్తులు తదితరులు ఇందులో పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటారని గొల్ల నవీన్ చెప్పడం జరిగింది. ఇప్పటివరకు ఇచ్చిన హామీలల్లో అన్ని మా యొక్క ప్రభుత్వం పూర్తి చేసుకోవడం జరిగింది అని గొల్ల నవీన్ చెప్పడం జరిగింది.

## మసీదుల అభివృద్ధి గురించి మంత్రిని కలిసిన షేక్ మమ్మద్

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)

పట్టణంలోని మసీదుల అభివృద్ధి గురించి జిల్లా మంత్రి అడ్డూరి



లక్ష్మణ్ కుమార్ ను కలిసి విన్నవించినట్లు మాజీ ఏఎంసి డైరెక్టర్ షేక్ మమ్మద్ తెలిపారు. షేక్ మహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ మెట్టుపల్లి పట్టణంలోని మసీదులు అభివృద్ధికై జిల్లా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మసీదులలో ఉన్న సమస్యలను, మసీదుల అభివృద్ధి గురించి మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మసీదుల అభివృద్ధికై తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మెట్పల్లి పట్టణానికి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ షేక్ మమ్మద్ తెలిపారు.

## సిపిఎం ఉద్యమ నిర్మాత కామ్రేడ్ ఏసి రెడ్డి నరసింహారెడ్డి 34 వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

సిపిఎం జనగామ ఉద్యమ నిర్మాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ ఏసి రెడ్డి నరసింహారెడ్డి గారి 34వ వర్ధంతి సభ జనగామ లోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరుగుతుంది. ఈ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కోరారు శుక్రవారం రోజున పార్టీ జిల్లా కార్యాలయంలో కరపత్రం విడుదల చేసిన అనంతరం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ ఏసి రెడ్డి గారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జనగామ ఆలేరు ప్రాంతాల్లో ముఖ్యమైన భూమిక పోషించడమే కాకుండా ఈ ప్రాంతంలో పీడనకు గురవుతున్న ప్రజలకు రక్షణ ఉండి భూస్వాముల భూములు పేదలకు పంచి ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు కామ్రేడ్ ఏఎన్ గారు అని అన్నారు .

జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు ముఖ్యంగా కరువు ప్రాంతమైన జనగామ డివిజన్ కు సాగునీరు కావాలంటే శ్రీరామ్ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా జనగామ ప్రాంతానికి నీరు అందించాలని అసెంబ్లీలో బయట పోరాటాలు నిర్వహించి న ఫలితంగా జనగామ ప్రాంతానికి నేడు సాగు నీరు వచ్చిందన్నారు. జనగామ ప్రాంత అభివృద్ధికి నిస్వార్థంగా సేవలందించిన ఏసిరెడ్డి గారి జులై 28 జరుగుతున్న



సభకు జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పార్టీ సభ్యులు నాయకులు ఏసి రెడ్డి గారి అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరటం జరిగింది ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పుత్కనూరు ఉపేందర్ నాయకులు దాసగొని సుమ బొట్టు సూరి బొట్టు శివ కనకచారి సౌందర్య బిక్షపతి దామెర అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల ప్రశంసలు పొందిన సింధూర ఆపరేషన్

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్సిసి విభాగమాద్వర్యంలో భారత సైన్యము



విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూరపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. పాకిస్తాన్ ఉగ్రవాదముకలు ఏప్రిల్ 22 2025న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో విచక్షణారహితంగా పర్యాటకులపై కాల్పులు జరపడం వల్ల 25 మంది పర్యాటకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సిరియాల్ తెలిపినారు. భారతదేశంలో పాకిస్తాన్ ఉగ్రవాద మూకలు పార్లమెంటుపై, అక్షరధాంపై, కార్గిల్ పై దాడి చేసి అనేకమంది ప్రాణాలను బలికొన్న దానికి ప్రతిఫలంగా భారతదేశము శాంతికాముఖంగా చర్యల ద్వారా సమస్యను పరిష్కరించాలని భావించింది. కానీ పాకిస్తాన్ వీటన్నింటినీ లక్ష్యం చేయక, అది మన అసమర్థతగా భావించి పహల్గావ్ లో పర్యాటకులపై విచక్షణాత్మకంగా కాల్పులు జరపడం వల్ల 25 మంది సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడం పట్ల భారతదేశము దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది .

దీనికి ప్రతిఫలంగా భారతదేశము వివిధ దేశాలతో దౌత్య పరంగా అనేక సమావేశాలు నిర్వహించి పాకిస్తాన్ చర్యను ఎండగట్టుటకు ప్రయత్నించింది. కానీ వాటన్నింటినీ పాకిస్తాన్ పట్టించుకోకపోవడం వల్ల తప్పనిసరి పరిస్థితులలో భారత ప్రభుత్వము పహల్గావ్ ఉగ్రవాద చర్యకు ప్రతిఫలంగా ఆపరేషన్ సింధూరం పేరుతో భారత వైమానిక మరియు నౌకా దళాలు సంయుక్తంగా పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపి ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేయడం జరిగింది. ప్రధానంగా ఉగ్రవాదులు నివసిస్తున్నటువంటి పాకిస్తాన్లోని 9 ప్రధాన స్థావరాలను నేలమట్టం చేసి, భవిష్యత్తులో ఎటువంటి ఉగ్రవాద చర్యలు భారతదేశంలో కొనసాగించిన దానికి ప్రతిఫలంగా భారతదేశము చర్యను తీసుకుంటుందని ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది.




భారతదేశము నిర్వహించిన ఆపరేషన్ సింధూర పట్ల ప్రపంచ దేశాలు భారత దేశ చర్యను సమర్థించడమే కాకుండా పాకిస్తాన్ పైన అనేక ఆంక్షలను విధించడం జరిగింది. ఇది భారత ప్రభుత్వం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా జరిపిన ఒక విజయవంతమైన సైనిక చర్య అని కర్నూల్ రమేష్ సిరియాల్ తెలిపినారు. అదేవిధంగా పాకిస్తాన్ వివిధ సమయాలలో భారతదేశంపై ఏ విధంగా దాడులు జరిపిందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు, ఎన్సిసి క్యాడేట్లకు, అధ్యాపక బృందానికి వివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎన్సిసి అధికారి డాక్టర్ విజయ, వైస్ ప్రిన్సిపల్స్ శ్రీమతి నిర్మల, డాక్టర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్, ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు నమ్మిన బంటు జీవన్ రెడ్డి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై25:

కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) కు నమ్మిన బంటు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అని టిఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజా నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జనంమెచ్చిన నేత ఎవరైనా ఉన్నారు అంటే ముందు వరుసలో ఆర్మూర్ మాజీఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నది,జగమెరిగిన సత్యం అని కేటీఆర్అంతరంగికులో అత్యంత ప్రాధాన్యత జీవన్ రెడ్డి కి కేటీఆర్ ఇస్తాడు అని దానికి చాలా ఉదాహరణలు ఉన్నాయని నరేందర్ పేర్కొన్నారు. ఇకపోతే ఈ మధ్య కాలంలో మాజీ ఎంపీ ఎంఎల్సీ కవిత సొంత కుటుంబం పై చేసిన ఎలిగేషన్ తో కేసీఆర్ జీవన్ రెడ్డి ని గెంటి వేశారు, అని సోషల్ మీడియా లో కాంగ్రెస్ బీజేపీ చేస్తున్న పుకార్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అర్థం అవుతుందని,ఎందుకంటే కేసీఆర్ కంటే ఎక్కువ గా కేటీఆర్ అనుచరుడిగా పేరు ఉంది. కెసిఆర్ కు దగ్గర ఉన్న వాళ్లు జీవన్ రెడ్డి మీద లేని పోని ఆరోపణలు పేపర్ లో రాయించడం ప్రతిపక్షాలు దాన్ని ఆసరా తీసుకొని ఆర్మూర్ లో సోషల్ మీడియా లో వస్తే ప్రజలు దాని మీద చర్చ జరగడం లేదు ఎందుకంటే ఆర్మూర్ లో బీజేపీ గెలిచినప్పటికీ ప్రస్తుత ఎమ్మెల్యేఅతి తక్కువ రోజుల్లో తిక్క తిక్క గా మాట్లాడి నియోజకవర్గం లో ప్రజలు ఏ మ్మెల్యే ని ఒక జోకర్ లా చూస్తున్నారు. సొంత బీజేపీ పార్టీ వాళ్లే తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ ఇంచార్జ్ ను కాంగ్రెస్ కార్యకర్తలు కానీ పేరు మోసిన పాత నాయకులు కానీ,కాంగ్రెస్ పార్టీ వాళ్ళు నియోజకవర్గం సరియైన నాయకుడి గా స్వీకరిస్తాలే లేరని ఆయన విమర్శించారు. వినయ్ రెడ్డి





పెర్ఫామెన్స్ కూడా నియోజకవర్గం తన దైన ముద్ర లేకపోవడం తో మాజీ ఏ మ్మెల్యే జీవన్ రెడ్డి ఉన్నప్పుడే బాగుంది అని ప్రతిపక్షాలు ఆయన కు పడని వారు కూడా అయిన పేరు ను తలుచుకుంటున్నారు.మొన్నటికి మొన్న ఈ మధ్య కాలం లో కుల సంఘాల భవనాలు కూల్చే కుట్ర చేస్తున్నారని ఏమ్మెల్యే రాకేష్ రెడ్డి మీద కుల సంఘాలు దుమ్మేతి పోస్తున్నాయి.బీజేపీ కూల్చమంటుంటే,కాంగ్రెస్ నాయకుడు వినయారెడ్డి హైదరాబాద్ లో సైలెంట్ అంటూ తమాషా చూడడం తో అందరికి బీజేపీ,కాంగ్రెస్ ల చిల్లర రాజకీయం తెలిసిపోయింది. ప్రతి ఒక్కరు కుల సంఘాల కోసం భూములు కేటాయించిన జీవన్ రెడ్డి గుర్తుకు రావడం అక్కడ చూసిన అయినా మీద చర్చ జరుగుతోంది.జీవన్ రెడ్డి మళ్లీ పుంజుకుంటున్నాడు అని కాంగ్రెస్, బీజేపీ లు కుట్రలు చేస్తున్నాయి.ఆర్మూర్ లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోయాయి ఒకడు కూడా ప్రజల గురించి ఆలోచన లేకుండా పోయింద నీ నరేందర్ విమర్శించారు.వ్యవసాయ భూములకు రైతులు తమపొలాలు కు వెళ్లే దారులు కూడా డంబర్ రోడ్ లు వేయడం తోప్రజలునెమర్వేసుకుంటున్నారు. జీవన్ రెడ్డి వేసిన రోడ్ ల లో ఒకటి కూడా కాంగ్రెస్,బీజేపీ వాళ్ళు వేసిన పాపాన పోలేదు, అభివృద్ధి విషయం లో ఏది ఏమైనా జీవన్ రెడ్డి తో పోటీ పడడం సాధ్యం కాదు ఆయన వివరించారు.తెల్లవారు జామున 3 గంటలకు గ్రామాలో తిరిగే జీవన్ రెడ్డి ని చూడండి పగటి వేషం వేసుకొని ఒక రెండు గ్రామాలు తిరిగి పొంతన లేని మాటలు మాట్లాడి సొంత పార్టీ వాళ్ళు కే సిగ్గు అనిపించేలా మాట్లాడడం మన రాకేష్ రెడ్డి చెల్లుతుందని, హైదరాబాద్ లో ఉంటూ ఒకటి రెండు రోజులు తూతూ మంత్రంగా నియోజకవర్గానికి రావడం,ఎటు తిరుగుతున్నాం ఎందుకు తిరుగుతున్నామో కూడా తెలియని పరిస్థితి వినయ్ రెడ్డి ఆర్మూర్ లో బ్రోకర్ కు ఎక్కువ జోకర్ కు తక్కువ అన్నట్టు ఉందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బోయిన్పల్లి, జూలై 25 (సాక్ష్యం న్యూస్):

మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన (ఎల్ ఓ సి) చెక్కులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మౌలాలి డివిజన్ కు చెందిన లబ్ధిదారులు రాజు కుమార్ కు రూ.2,20,000 శివాన్ని శివ శంకర్ కు రూ.60,000, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన సంతోష్ ఎల్ ఓ సి రూ: 2,00,000. చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురుగేష్ , అమినుద్దీన్, మేకల రాము యాదవ్, భాగ్యనంద్ రావు, మహేష్, నవాబ్, దినేష్, రాజు, కాశి యాదవ్, బాలస్వామి, జానకిరామ్, రామదాసు, చందు, ఉష, వైశాలి తదితరులు పాల్గొన్నారు.



## రైతులపై దోపిడి కొనసాగుతోంది

సాక్ష్యంన్యూస్ సదాశివపేట:



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం తెలంగాణలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎరువులు మందులు మసాలాల సరఫరాలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయి. రైతులకు అవసరమైన కీలకమైన ఎరువులు, కీటకనాశక మందులు, తేలకు కావలసిన మసాలాలు సరైన సమయంలో సరైన ధరలకు అందడం లేదు. ప్రజా రైతు మిత్ర మండలాల్లో పార్టీలజర్ కంపెనీల దళారీలు కొన్ని ప్రత్యేకమైన లిక్విడ్స్ తీసుకుంటేనే మిగిలిన మసాలాలను ఇవ్వగలమంటూ బలవంతంగా కాంబో లలో విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారు ఇది పూర్తిగా చట్టవిరుద్ధంరైతుల నమ్మకాన్ని దోచే విధంగా అధిక ధరలకు నాణ్యతలేని ఉత్పత్తులు అమ్ముతూ లాభాలు ఆర్జిస్తున్నారు ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించాలి మండల వ్యవసాయ శాఖ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతుల భద్రత కోసం ప్రత్యేక బృందాలు నియమించి అన్ని మండలాల్లో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అలాగే రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు ఎమ్మార్పీ కు అందేలా భరోసా కల్పించాలి రైతు సంక్షేమమే నినాదంగా చెప్పే ప్రభుత్వం రైతులను రక్షించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అన్నారు.

## మామునూరు ఎయిర్పోర్టు భూసేకరణకై 205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :



వరంగల్ నగర అభివృద్ధికి దోహదపడే మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. భూసేకరణ నిమిత్తం 205 కోట్లు విడుదల చేస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుంది అని పేర్కొన్నారు. ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ఇప్పుడు కేంద్ర విమానయాన శాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వ చొరవను దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ నిర్మాణ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం వ్యూహాలు

### పర్యాటక శాఖ మాస్టర్ కార్డు వర్క్‌షాప్

విజయవాడ,జూలై25(సాక్ష్యం): విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు కల్పించడం, సాధారణ క్షణాలను అసాధారణ కథలుగా మలిచే సదుద్దేశంతో ప్రతి అమూల్యమైన అనుభవం జీవితకాలం నిలిచే జ్ఞాపకాలను సృష్టించడానికి విజయవాడ ఆటోనగర్ లోని ఏపీ పర్యాటక శాఖ కార్యాలయంలో మాస్టర్ కార్డు వర్క్‌షాప్ జరిగింది. మాస్టర్ కార్డు వర్క్ షాప్ ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, మార్గదర్శకాలు, విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు అందించేందుకు అవసరమైన విధానాలు రూపొందించడం, కార్డు హోల్డర్ల అభిరుచులు, ప్రపంచస్థాయి ఈవెంట్లను యాక్సెస్ చేయడానికి అవసరమైన అంశాలపై కీలక చర్చలు జరిగాయి. భవిష్యత్ అంతా టూరిజందే అని పేర్కొని అందుకు తీసుకోవాల్సిన చర్యలను సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ లు నిర్దేశించిన నేపథ్యంలో ఆ దిశగా పర్యాటక శాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక రంగానికి అద్భుతమైన ట్యాగ్‌లైన్, మంచి థీమ్ సిద్ధం చేసే అంశంపై చర్చించింది.. త్వరలోనే సంబంధిత ట్యాగ్ లైన్ సిద్ధం చేసి సెప్టెంబర్ లో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని మాస్టర్ కార్డు వర్క్ షాప్ లో అధికారులు ప్రతిపాదించారు. అదే విధంగా సాంస్కృతిక, ఇతర మంత్రిత్వ శాఖ అధికారులతో సంబంధాలను సులభతరం చేయడం, ప్రభుత్వ యాజమాన్యంలోని ఛానెల్‌లలో సోషల్ మీడియా ప్రమోషన్‌కు మద్దతు కల్పించడం, పర్యాటకులు లీనమయ్యే అనుభవాలను రూపొందించడంలో సహకారం పొందడం, వారసత్వ ప్రదేశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వడం, భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాస్టర్ కార్డ్ హోల్డర్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పర్యాటకులకు అమూల్యమైన జ్ఞాపకాలను కల్పించడం, వారితో కలిసి పనిచేయడానికి తాము ఎదురుచూస్తున్నామని చెప్పడమే లక్ష్యంగా వర్క్ షాప్ జరిగిందని ఏపీటీ-డీసీ ఎండీ ఆమ్రపాలి కాట ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ పర్యాటక రంగం వేగంగా వృద్ధి చెందుతుందని, త్వరలోనే దక్షిణాసియాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక విడిది కేంద్రంగా, ప్రధాన గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంగా పెట్టు-కున్నామన్నారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఖ్యాతిని,సాంస్కృతిక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటాలన్న సదుద్దేశంతో మాస్టర్ కార్డు వర్క్ షాప్ జరిగిందని అధికారులు తెలిపారు. విభిన్న పర్యాటక అనుభవాల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు మరుపురాని అనుభవాలు ఇవ్వడమే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాంతాలను నాలుగు సర్క్యూట్ లను విభజించి సర్క్యూట్ లను పర్యాటక శాఖ రూపొందించింది. అందులో భాగంగా అరకు, వైజాగ్ రీజియన్ ద్వారా గిరిజన సంస్కృతిని పరిచయం చేయడం, గిరిజనులతో మమేకం అయ్యేలా, స్థానికంగా తయారయ్యే వస్తువులను పర్యాటకులు స్వయంగా వీక్షించే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఉభయ గోదావరి సర్క్యూట్ ద్వారా గోదావరి బ్యాక్ వాటర్ అందాలు, కొబ్బరి చెట్ల మధ్య, బోటు-లో ప్రయాణ అనుభవాల కల్పన, సూర్యలంక, చీరాల సర్క్యూట్ ద్వారా తీర ప్రాంత జీవనం, మత్స్యకారుల జీవనశైలి, చేనేత వారసత్వ అనుభూతులను కల్పించాలని నిర్ణయించారు. తిరుపతి సర్క్యూట్ ద్వారా అధ్యాత్మిక అనుభవాలు, నేతన్నల జీవనశైలి, ప్రకృతి సహజ సిద్ధ ప్రాంతాల్లో గడపడం ద్వారా కలిగే అనుభూతులను పర్యాటకులకు కల్పించనున్నారు.సరైన మార్కెటింగ్ ప్రణాళిక, అన్ని బ్రాండింగ్ అవకాశాలను అందిపుచ్చుకునే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని, ఈ నేపథ్యంలో తమ భాగస్వామం అవసరమని మాస్టర్ కార్డు హోల్డర్లను అధికారులు కోరారు.ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న అందరికీ ఎండీ ఆమ్రపాలి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న మాస్టర్ కార్డు హోల్డర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వర్క్ షాపు ద్వారా ఏపీ పర్యాటక శాఖ కల్పించిన అవగాహన, అందించిన అతిథ్యం, తమతో గడిపిన సమయానికి ధన్యవాదాలు తెలిపారు. ఇది గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తమ మద్దతు, పూర్తి భాగస్వామ్యం అందిస్తామని హామీ ఇచ్చారు.వర్క్ షాప్ లో పర్యాటక శాఖ అధికారులు, మాస్టర్ కార్డు హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

### రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,జూలై25(సాక్ష్యం): ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఏపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి అమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## ఆన్‌లైన్లోనే శ్రీవారి దివ్యానుగ్రహ టిక్కెట్లు

### శ్రీవారి దర్శనం కోసం డబ్బులు వసూలు చేసిన ముఠా పట్టివేత

తిరుమల,జూలై25(సాక్ష్యం):శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కీలక సూచన చేసింది. తిరుపతి అలిపిరిలోని సప్త గో ప్రదక్షిణ మందిరంలో ప్రతీరోజు నిర్వహించే శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహం టికెట్లను ఇకపై ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేస్తామని టీటీడీ స్పష్టం చేసింది. ఇది ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ప్రతి రోజు 200 టికెట్లు- మాత్రమే ఆన్‌లైన్‌లో జారీ చేయాలని నిర్ణయించినట్లు- వివరించింది. ఈ విషయాన్ని శ్రీవారి భక్తులు గమనించాలని సూచించింది.ఈ టికెట్ల ద్వారా రూ.1600/చెల్లించి గృహస్తులు (ఇద్దరు) విశేష హోమంలో పాల్గొనవచ్చని పేర్కొంది. హోమంలో పాల్గొన్న గృహస్తులకు రూ.300/ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పిస్తారని తెలిపింది. అయితే గతంలో ప్రతీ రోజు భక్తులకు కరెంటు- బుకింగ్ ద్వారా 50 టికెట్లు-, ఆన్‌లైన్‌లో 150 టికెట్లు- జారీ చేసే వారు. ఇదిలావుంటే తిరుమలలో శ్రీవారి సర్వదర్శనం సులభంగా చేయిస్తామంటూ కొందరు దళారులు ముఠాగా ఏర్పడ్డారు. ఆ ముఠా గుట్టు-ను టీటీడీ విజిలెన్స్ అధికారులు రట్టు చేశారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడకుండా నేరుగా స్వామివారి ఉచిత దర్శనం ఏర్పాటు- చేయిస్తామంటూ ఈ రు ముఠా.. దాదాపు 25 మంది భక్తుల నుంచి ఒక్కొక్క భక్తుడి నుంచి రూ.1500 వసూల్ చేసింది. అనంతరం భద్రతా సిబ్బందితో ఈ ముఠా కుమ్మక్కై. వారికి స్వామివారి దర్శనం చేయించినట్లు- విజిలెన్స్ విభాగం గుర్తించింది.

# అమరావతి చుట్టూ భూ బాగోతం

### పదెద్లకు పేదల భూములు కట్టబెట్టే కుట్ర
### ఏడాది దాటినా సామాన్యుల సమస్యలు పట్టిని ప్రభుత్వం
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

విజయవాడ,జూలై25(సాక్ష్యం): ఏడాది పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసమస్యలను పూర్తిగా గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వానికి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ భూములెలా కారు చౌకగా కట్టబెట్టాలి, వారు దోచుకోవడానికి ఎంత తొందరగా అనుమతులివ్వాలనే ధ్యాస తప్పా మరో పని లేకుండా పోయిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో ఆపార్టీ ఎన్‌టిఆర్‌జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఎం కేరళ మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అగ్రనాయకులు విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి.. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై




వెంకటేశ్వరరావు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... ప్రభుత్వంలోని ప్రతి స్థాయిలో అవినీతి అడుగడుగునా రాజ్యమేలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక చర్యలు, పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీల మోత, స్మార్ట్‌మీటర్ల ప్రమాదం వంటి సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 56 మండలాల 'సిఆర్‌డిఏ రాజధాని' ప్రాంత పరిధిలో జరుగుతున్న హడావుడి అంతా బడా కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి తప్పా... ఈ ప్రాంత ప్రజలను పూర్తిగా కూటమి ప్రభుత్వం వదిలేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది కాలం కూటమి ప్రభుత్వ పని తీరును పరిశీలిస్తే మంత్రులు దగ్గర నుంచి ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటు-లో లేకుండాపోయారని, ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. స్వదేశీ, విదేశీ బడాకంపెనీలకు విలువైన భూములను ఎలా దోచిపెట్టాలి, పందారం చేయాలనే ఆలోచన తప్పా... అభివృద్ధి వైపు ప్రభుత్వానికి దృష్టి లేకుండా పోయిందని విమర్శించారు. రూ.400 కోట్లు- విలువ చేసే అత్యంత ఖర్గీ÷నై ఐదు ఎకరాల విజయవాడ గవర్నర్‌పేట ఆర్‌టిసి పాత బస్టాండ్‌ను బడాకంపెనీ అయిన లూలూ కంపెనీకి దారాదత్తం చేయడానికి, అలాగే విద్యాధరపురం డిపో, స్పోర్ట్స్ సిటీ- పేరుతో మూడు వేల ఎకరాలు, ఇలా ప్రభుత్వ భూములను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ బడాకంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు గ్లోబల్ -టె-ండర్ల ఆహ్వానం ఏమో కానీ... గోతులమయంగా తయారయిన రోడ్లను బాగు చేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. మెట్రో ప్రాజెక్టుకు వంద శాతం నిధులు కేంద్రమే భరించేటట్లు- ప్రధాని మోడీపై సిఎం చంద్రబాబు వత్తిడి తీసుకురావాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో కట్టలేరు మీద వంతెన దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే 16 ఏళ్ల నుంచి విజయవాడ గుణదల ÷-లపైఓవర్ శిలాఫలకానికే పరిమితం అయిందని, ఇదే విధంగా బుడమేరు ముంపు నివారణా చర్యలు ప్రకటనలకే పరిమితం అయిందని, దీని నివారణా చర్యలకు ఏడు వేల కోట్లకు గాను కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా రాలేదన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు దశాబ్దాలు గడుస్తున్నా ఒక్క అంగుళం ముందుకు సాగడం లేదన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తామంటు-న్న అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ అప్పే గతి అయిందని దుయ్యబట్టారు. ఇసుక, బూడిద, గ్రావెల్ ఇలా దేనినీ వదిలిపెట్టకుండా గత వైసిపి ప్రభుత్వంలో మాదిరిగా కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు అవినీతిలో పోటీలు పడి దోచుకుంటు-న్నారని విమర్శించారు. మద్యం షాపులతో పాటు బెల్టుషాపులు గ్రామానికి ఐదారు చొప్పున పుట్టగొడుగుల్లా వెలుస్తూ సమయపాలన లేకుండా యథేచ్ఛగా మద్యం విక్రయాలు ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలతో పాటు- భారాలకు వ్యతిరేకంగా నిర్దిష్ట సమస్యలను తీసుకొని సిపిఎం శ్రేణులు క్షేత్ర స్థాయి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ స్థానిక సమస్యలు???కర్తవ్యాలపై మాట్లాడారు. వచ్చే నెల 5వ తేదీన స్మార్ట్‌మీటర్లు పెట్టద్దని, పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని వచ్చే నెల 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు, విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని కోరారు. జిల్లాలో ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, అవి పరిష్కారమయ్యేంత వరకు దీర్ఘకాలిక పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీదేవి, బోయి సత్యబాబు, పి.వి ఆంజనేయులు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, ఎం నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

### పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి
### అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి,జూలై25(సాక్ష్యం): రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత - టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ-చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన



అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్‌ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు -టె-ండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ- కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీ-లు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి... సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టు-కునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి...

# పీ-4 మోడల్‌లో బిసి హాస్టళ్ల అభివృద్ధి

### ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం
### సామాజిక బాధ్యత కింద పేదల అభివృద్ధి
### మంత్రి సవిత పిలుపు

అమరావతి,జూలై25(సాక్ష్యం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు- వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు... 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటు-ంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి



ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు- కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు- భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు. కార్పొరేట్ కు దీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు- సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు- మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు- అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించ వచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు- చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు- లైబ్రరీలు కూడా ఏర్పాటు- చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు- విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీ-రియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్సీ అనంతబాబుకు చుక్కెదురు

### ఎస్సీ,ఎస్టీ కోర్టు విచారణపై స్టేకు నిరాకరణ

అమరావతి,జూలై25(సాక్ష్యం): డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ కేసు పునర్విచారణ చేసుకోవచ్చని హైకోర్టు స్పష్టతనిచ్చింది. కాగా, ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాలు చేస్తు ఎమ్మెల్సీ అనంతబాబు పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. అనంతబాబు పిటిషన్ పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు.. స్టే కు నిరాకరించడంతో ఈ కేసు పునర్విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి. దీంతోవైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. 2022 మే 19న కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన ఎమ్మెల్సీ అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు-ంబం కోరింది. కేసు విషయంలో న్యాయం చేస్తామని, నిందితులను శిక్షిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగానే మృతుడి తల్లి ఫిర్యాదుపై తదుపరి చర్యలు తీసుకున్నారు. కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతి కోరుతూ ఇటీ-వల ప్రత్యేక దర్యాప్తు బృందం రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టును కోరగా.. న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు**



కోదాడ జులై 25( సాక్ష్యం)
మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తున్న దృష్ట్యా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు.మట్టి మిద్దెలు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చెరువు పరివాహక ప్రాంతంలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దు పశువుల సైతం నీటిలోకి తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలి , విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి దగ్గరకు వెళ్లొద్దని సూచించారు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్ లో నేడు బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం రాష్ట్ర సదస్సు

## వర్క్ షాప్ ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 25:
బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం రాష్ట్ర సదస్సును శనివారం మల్లాపూర్ లోని వీఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల



దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇతర నాయకులతో కలిసి సదస్సు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ , గ్యాదరీ కిషోర్ కుమార్,బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,కార్పొరేటర్లు, బీఆర్ఎస్వీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " ప్రకాశంజిల్లా చైర్మన్ గా షేక్ మగ్బుల్ బాషా

**ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి సామాన్యుని న్యాయం కొరకే ' పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ '**

సాక్ష్యం బ్యూరో ఇంచార్జీ :
'పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్' ప్రకాశం జిల్లా చైర్మన్ గా షేక్ మగ్బుల్ బాషా ఉత్తర్వులు అందుకున్నారు.పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్..జాతీయ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థ.. పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ (%ళీజీ%) తరపున,దేశవ్యాప్తంగా సమాజానికి ఉత్తమ సేవను అందించడానికి డీడ్ ఆఫ్ ది ట్రస్ట్ మరియు %ూ.ఖీ.ూ.జీ% చట్టం ప్రకారం ఈ క్రింది వాగ్దానాలు చట్టబద్ధంగా వర్తిస్తాయి.ఈ వాగ్దానాల ప్రకారం,మానవ హక్కులను రక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి, మహిళలు మరియు పిల్లల హక్కులను రక్షించడానికి,రాజ్యాంగం మరియు చట్టాన్ని రక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి,శ్రమ మరియు పేదలకు మద్దతు ఇవ్వడానికి,మహిళలు మరియు సాధికారత,పిల్లల సంరక్షణ మరియు రక్షణ కోసం,సామాజిక న్యాయం మరియు సాధికారత కోసం పనిచేస్తుంది,విద్య కోసం పనిచేస్తుంది, నేరం, విూంన, అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తుంది మరియు మానవులలో సమానత్వ హక్కుల కోసం పోరాడే హక్కులు,జంతు రక్షణ హక్కుల కోసం పనిచేస్తుంది, కుటుంబ స్వంస్యలలో కౌన్సెలింగ్,ప్రకృతి మరియు అటవీ సాధికారత కోసం పనిచేసే హక్కు,ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ఉద్యోగుల హక్కులను రక్షించే హక్కు,భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కుల కోసం పోరాడే హక్కు కలిగి ఉంటుంది.భారత ప్రభుత్వం " న్యూఢిల్లీ జాతీయ కమిషన్లు యస్ .సి కమిషన్,బి.సి.కమిషన్,యస్ .టి కమిషన్,మైనారిటీ కమిషన్,మరియు మహిళా కమిషన్ ద్వారా " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " ప్రజలకి సత్వరమే న్యాయం చేయడంలో ముందుంటామని " షేక్ మగ్బుల్ బాషా" పత్రికా ముఖంగా తెలిపారు.పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ ఫౌండర్ %ఉ% చైర్మన్ దగ్గుపాటి మాధవరావు నియామక ధ్రువపత్రాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఒంగోలు పట్టణ కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " ప్రకాశంజిల్లా చైర్మన్ " షేక్ మగ్బుల్ బాషా " మాట్లాడుతూ భారతదేశానికి సర్వోన్నతమైన రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా,ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " అనునిత్యం ప్రజా పోరాటాల పై లంచగొండి అధికారుల పనితీరు వ్యవహార శైలి పై,దేశంలో ప్రతి పౌరుని ప్రాథమిక హక్కులను తెలిపేందుకు సమాజంలో అవగాహన సదస్సుల ద్వారా అమాయకపు ప్రజలను మేలుకొలిపే పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రకాశంజిల్లాలో సామాన్యునికి న్యాయం చేకూరేలా" పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " అండగా ఉంటుందంటూ,ఎవరికైనా సరే అన్యాయం జరుగుతుందంటే ఈ క్రింది ఫోన్ నెంబర్ కు 94942 49774 కు సంప్రదించవలసిందిగా తెలియజేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.



## వర్షాల నేపథ్యంలో విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలి: ఖానాపురం ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ

ఖానాపురం, జులై25 (సాక్ష్యం న్యూస్):
గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని వరంగల్ జిల్లా ఖానాపురం మండల ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ కోరారు . ఈసందర్భంగా ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ మాట్లాడుతూ పలు సూచనలు ప్రజలకు తెలియజేశారు. రైతులు , వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు . కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు . ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు . తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదన్నారు. ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సమీపంలోని సంబందిత విద్యుత్ అధికారులకు ,సిబ్బందికి గాని టిజీ ఎన్ పిడిసీఎల్ టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయవచ్చునన్నారు. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/ వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్



సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉ ందన్నారు. ప్లాస్టిక్ దండెములను ఉ పయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ ఫార్మర్లు , స్థంబాల దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలని కోరారు. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు , సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. వ్యవసాయ మోటార్లకు , గృహాలలో నాణ్యత గల, అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించాలని సూచించారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్న సంఘటనలు ఉన్నాయి. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరుతున్నామన్నారు. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం అని తెలిపారు. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదన్నారు. వ్యవ సాయ పంపుసెట్లను , స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెనన్నారు. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చునన్నారు. రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని , అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్ తో పనులు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని తెలిపారు. విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు ముందస్తుగా తెలపాలన్నారు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ఎట్టి పరిస్థితుల్లో చేయకూదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు . గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ లను సంప్రదించి వారి సేవలను పొందండని వివరించారు.

## పేదల పోరాటాల వీరుడు కందికొండ కుమారస్వామి

**ప్రథమ వర్ధంతి సభలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

గీసుగొండ జులై25 (సాక్ష్యం న్యూస్ ) :
కష్టజీవుల రాజ్యం కోసం పరితపించి పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరుడైన వీరులో ఒకరు కామ్రేడ్ కందికొండ కుమారస్వామి అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ కందికొండ కుమారస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా గీసుగొండ మండల కేంద్రంలోని ఓంకార్ నగర్ లో మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్షతన సభ జరిగింది. ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి డివిజన్ కార్యదర్శి మంద రవి మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద మహిళలకు ప్రజలకు సమస్యలు పరిష్కారం కోసం పనిచేసేది కేవలం ఎర్రజెండా పట్టుకున్న కార్యకర్తలేనని అందుకు మార్క్సిజమే దిక్సూచి అని ఆ దిశలోనే ఓంకార్ గారి



చూపిన బాటలో ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడుగా మండల కార్యదర్శిగా కామ్రేడ్ కందికొండ కుమారస్వామి నిరంతరం పేద ప్రజల కోసం పరితపించేవాడని ఆయన కృషితోటే ఓంకార్ నగర్ కాలనీ ఏర్పడిందన్నారు. ముక్కుసూటితనంతో పార్టీ నిర్మాణం కోసం నిరంతరం తుది శ్వాస విడిచే వరకు పనిచేశాడని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్ డివిజన్ కమిటీ సభ్యులు కరుణాకర్ మండల కమిటీ సభ్యులు జెట్టి రాజుఓంకార్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు పులి చేరి సుధాకర్ శిరసాలయ్య రాజమౌళి పెంద్యాల మల్లయ్య మహిళా కమిటీ సభ్యులు ఈక యమున జెట్టి రేణుక జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో శ్రావణ సందడి వచ్చేసింది.!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివ్వంపేట మండల కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సంతోషిమాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని



సంతోషిమాత అమ్మవారి కి పంచామృతాలు, పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేకం పూజలు చేశామని పూజారి శాస్త్రుల శ్రీ హర్ష తెలిపారు. ఈ సందర్భంగా పూజారి శాస్త్రుల శ్రీ హర్షశర్మ మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో శ్రావణ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. మహావిష్ణువుకు ప్రీతికర మైన మాసం ఇది. అన్ని శుభకార్యాలకు శ్రావణం అనుకూలం మహిళలు వ్రతాలు ఆచరిస్తారని అన్నారు. సంతోషిని మాత అమ్మవారికి భక్తులు పలు విధ ద్రవ్యాలు, గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి, రకరకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి ధూప, దీపం, పండ్లు, ఫలాలు నైవేద్యం సమర్పించి మంగళహారతి చేశారు.సంతోషి మత రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో చలో వేములవాడ!!

సాక్ష్యం న్యూస్, శివంపేట:
రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఘన విజయం సాధించిన సందర్భంగా వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు 20 వాహనాలలో మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం రామాయంపేట, నర్సాపూర్ కౌడిపల్లి, వెల్దుర్తి, శివంపేట కొల్చారం, తదితర మండలాల నుంచి మున్నూరు కాపు కులస్తులు వేములవాడ తరలి వెళ్లారు. ఎంకె సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రమాణ స్వీకార మహోత్సవ సభ ముగిసిన తర్వాత వేములవాడలోని శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామిని, అలాగే బద్ది పోచమ్మ ఆలయాల్లో అమ్మవారిని, స్వామి వారి దర్శించుకొని ఆలయాల్లో ఆయన కార్యవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంఘం యొక్క కమిటీలను వేసుకొని గ్రామీణ



స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. వీలైనంత త్వరలోనే సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకం చేపడతామన్నారు. ప్రస్తుత రాజకీయ సమాజంలో మున్నూరు కాపుల పాత్ర చాలా తక్కువగా ఉన్నదని ప్రభుత్వాలు మనల్ని చిన్న చూపు చూడడం తగదని, రాబోయే రోజులలో మన సత్తా మన సమ్మేళనం ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చల్ల నరేందర్, దేమే యాదగిరి, వీర్ కుమార్, పద్మ రాజశేఖర్, ఏ మల్లేశం, జి మహేష్, ఏ కుశయ్య, ఏ రాజు, లతో పాటు కుల పెద్దలు, సంఘ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

**-ప్రభుత్వ నియమనిబంధనలు పాటించాలి**
**-హౌసింగ్ డీఈఈ సతీష్ తివారి**

నారాయణఖేడ్ జూలై 25( సాక్ష్యం న్యూస్ )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన లబ్దిదారులు ప్రభుత్వ



నియమనిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ డీఈఈ సతీష్ తివారి తెలిపారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణానికి చెందిన లబ్దిదారుడు జాన్సన్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ పథకం సామాన్యుల కలల ఇంటిని నిజం చేస్తోంది. అందుకే లబ్దిదారులు నిర్మాణ పనులు నిబంధనల మేరకు స్థిరంగా, వేగంగా పూర్తి చేయాలన్నారు. బెస్మెంట్ నిర్మాణం పూర్తయిన వెంటనే మొదటి బిల్లును మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు సత్యనారాయణ, వంశీ, మున్సిపల్ వార్డు అధికారి పండరీ, తదితరులు పాల్గొన్నారు.

## కూతురి వివాహ వేడుకకు హాజరుకావాలని మాజీ మంత్రి తలసానిని కోరిన గీతా దయాకర్

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 25:
ఈనెల 30న జరగనున్న తన కూతురి వివాహానికి హాజరు కావాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, కంటెస్టెంట్ కార్పొరేటర్ గీతా దయాకర్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వెడ్డింగ్ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి సత్కరించారు.



## కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయండి

### కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 25 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో కార్గిల్ స్థూపం వద్ద గాదె రాంబాబు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జులై 26వ దేశం కోసం అమరులైన సైనికుల స్మారకార్థము రూపొందించిన కార్గిల్ స్థూపం వద్ద కార్గిల్ విజయ్ దివాస్ నిర్వహించడం జరుగుతున్నది.



అధికారులు,రాజకీయనాయకులు, సర్పంచులు,విద్యార్థులు, మేధావులు, సైనిక కుటుంబాలు,మాజీ-సైనిక కుటుంబాలు,విద్యావేత్తలు,ఇట్టి కార్యక్రమములో పాల్గొని మనకోసం- దేశకోసం ప్రాణాలర్పించిన సైనికులకు పువ్వులతో శ్రద్ధాంజలి ఘటించి జై జవాన్ జై కిసాన్ నినాదంతో వారి ఆత్మకు శాంతి చేకూర్చేలా కార్గిల్ విజయ్ దివసును ఘనంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అందరు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.అమరుల త్యాగాలు వారి మరణం వృద్ధా పోదు అని నిదానాలు చేస్తూ పాల్గొనాలని విజ్ఞప్తి చేసిన కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు కోరారు.

## బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని





మందుల స్టోర్ గదిని, సిబ్బంది హాజరు వివరాల పట్టిక, ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ ఓపీ రిజిస్టర్ లను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా ప్రజల యొక్క హెల్త్ వివరాలను సేకరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహించాలని, సూచించారు, ఆరోగ్య కేంద్ర పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు, వైద్యులు సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు, ప్రజలకు అందించే వైద్య ఆరోగ్య సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం





డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఉదయం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీ స్కూల్ మధ్యాహ్నం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో మొత్తం 140మంది విద్యార్థులను పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది.డాక్టర్ రవి మాట్లాడుతూ వర్ష కాలంలో దోమల ద్వారా వ్యాపించే, వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడు వాపు, బోధకాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం లో పల్లె దవాఖాన సిబ్బంది సిరి,హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ,ప్రిన్సిపాల్ దయాకర్, సోమోజీ ఏ ఎన్ ఎం ఎస్ ఝాన్సీ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు

### ఆలయాల వద్ద సౌకర్యాలకు రూ.20 లక్షల నిధులు మంజూరు

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 25: చిలుక నగర్ డివిజన్ లో ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లన్నీ సిద్ధం చేయాలని చిల్కానగర్ డివిజన్లోని లోని మరల మైసమ్మ, పోచమ్మ, మజ్జి గౌరమ్మ ఆలయాల తో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయాల పరిసర ప్రాంతాలకు రూ. 20 లక్షల నిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరు చేయించినట్టు తెలిపారు. జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులను చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆదేశించారు. శుక్రవారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఉత్సవాలు జరిగే ఆలయాలను కార్పొరేటర్ బన్నాల గీత సందర్శించారు. వర్షాకాల నేపథ్యంలో ఆలయాల వద్ద పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి వేళలో భక్తులకు ఇబ్బంది కలగకుండా వీధి దీపాలు, వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుడికి వచ్చే దారిలో రహదారులన్నీ గుంతలు లేకుండా మరమ్మత్తు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కోరారు. బోనాలు ఉత్సవాలను అత్యంత వైభవంగా మరియు శాంతియుతంగా జరుపుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుల సైతం కోరారు. బోనాల ఉత్సవాలను చిల్కానగర్ కె తలమానికంగా నిలిచేలా నిర్వహిస్తామని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గారు తెలిపారు.ప్రతి ఆలయం వద్ద పాత హెూల్స్ ని ప్యాచ్ వర్క్ చేయించడం జరిగిందని, పారిశుద్ధ్యం మంచినీటి,



జిహెచ్ఎంసి లైట్స్, మరియు విద్యుత్ డిపార్ట్మెంట్ల వారితో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. శుక్రవారం పలు విభాగాల అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పలు ఆలయాలను సందర్శించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, శానిటేషన్ డిపార్ట్మెంట్ డి ఈ చందన, ఎలక్ట్రిసిటీ సిబ్బంది రాము, వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఓయూ లో "గ్లోబల్ ఫ్యూచర్స్: కంట్రీ-వైజ్ స్టడీ అండ్ కెరీర్ గైడ్" పై విదేశాలలో ఉచిత అర్ధ-రోజుల అధ్యయనం

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 25: హెచ్‌సిడిసి డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయా చరణ్, హెచ్‌సిడిసి కోఆర్డినేటర్




డాక్టర్ పి. మురరాధర్ రెడ్డి ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క వివిధ క్యాంపస్, కాంపిట్యూంట్, అనుబంధ కళాశాలల నుండి అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ సెషన్‌లో పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం ఓయూ విద్యార్థులకు అంతర్జాతీయ అధ్యయనం, పని అవకాశాలను ప్రోత్సహించడం, గ్లోబల్ కెరీర్ సంసిద్ధతపై దృష్టి సారించి, అంతర్జాతీయ విద్య, వృత్తిపరమైన పరిసరాలలో విజయవంతం కావడానికి అవసరమైన జ్ఞానం, వనరులతో విద్యార్థులను సన్నద్ధం చేయడమే హెచ్‌సిడిసి లక్ష్యం.ప్రొఫెసర్ జి. విజయా చరణ్ పాల్గొనేవారిని మరియు వనరుల వ్యక్తి మిస్టర్ జి.వెంకటేశ్వర, హెచ్ సి డి సి యొక్క మూడు ప్రధాన విషయాలను వరుసలను వివరించారు. ముఖ్యంగా 1. విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి,2. ఉద్యోగ అవకాశాలను సులభతరం చేయడం.3 విదేశాలలో చదువుకోవడానికి మద్దతు ఇవ్వడం.విదేశాలలో ఉన్నత విద్యను కొనసాగించాలని కోరుకునే విద్యార్థులకు ఈ చొరవ ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుందని మరియు సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి నిర్మాణాత్మక మార్గదర్శకత్వం కోసం చూస్తున్నారని ఆమె పేర్కొంది.

అతని చిరునామాలో డాక్టర్ పిమురరాధర్ రెడ్డి అకాడెమిక్ సుసంపన్నం, సాంస్కృతిక బహిర్గతం, వ్యక్తిగత అభివృద్ధి మరియు మెరుగైన కెరీర్ అవకాశాలతో సహా విదేశాలలో చదువుకోవడం వల్ల కలిగే బహుళ ప్రయోజనాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ విద్య విద్యార్థులకు గ్లోబల్ జాబ్ మార్కెట్లో పోటీ ప్రయోజనాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సెషన్ లో యూఎస్ఏ, యూకే, కెనడా, జర్మని, ఆస్ట్రేలియాతో సహా ఏడు అగ్ర అధ్యయన గమ్యస్థానాలలో ఉన్నత విద్యపై మార్గదర్శకత్వాన్ని కలిగి ఉంది. ముఖ్య అంశాలు ట్యూషన్ ఫీజులు, పార్ట్‌టైమ్ వర్క్ ఆప్షన్స్, పోస్ట్-స్టడీ వీసా అవకాశాలు మరియు శాశ్వత రెసిడెన్సీకి మార్గాలు.ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముమ్మరంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు

**యూరియా ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు**

**స్టాక్ ఉన్న విక్రయించకుంటే లైసెన్సుల రద్దు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 (సాక్ష్యం న్యూస్): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా( 18 )మండలాలలో ఉన్నటువంటి ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జ్ వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు, ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లాలోని అన్ని






మండలాలలో ఉన్నటువంటి వ్యవసాయ ఫర్టిలైజర్స్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల విస్తరణ అధికారులు సంబంధిత సిబ్బంది అందరూ కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు, రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయకుంటే వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు, ప్రస్తుత సీజన్ అనుగుణంగా జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు, కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు, జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన మంచి విత్తనాలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు,

## అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 25 (సాక్ష్యం న్యూస్): జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్



కుమార్ సింగ్ శుక్రవారం చిన్న గూడూరు, కురవి మండలం నేరేడ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు,ఎంపీడీవో కార్యాలయం,అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, చిన్న గూడూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు, సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు, అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు సిద్ధం చేస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, షెడ్యూల్ ప్రకారం డైట్ మెనూ పక్కగా పాటించాలని అన్నారు, చిన్నపిల్లలకు అర్థమయ్యే రీతిలో రైమ్స్ విద్య బోధనలు అందించాలని సూచించారు, ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు, పిల్లలకి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ డైట్ మెనూ పక్కా పాటించాలని అన్నారు, ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా అత్యుత్తమ బోధనలు అందించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు, పరిసరాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచుకుంటూ సాలిటేషన్ నిర్వహించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు, ప్రభుత్వం పిల్లలకు కల్పించే ఎడ్యుకేషనల్, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించడం జరిగింది అన్నారు, ఇప్పటికే ప్రతి ఒక్కరూ జిల్లా స్థాయి అధికారి వారికి కేటాయించిన ప్రదేశాలలో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని, విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు మానసిక ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు, అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణులు చేత కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు, విద్యార్థుల యొక్క హాజరు శాతం పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చర్యలు తీసుకోవాలని అన్నారు,

## మెడికో విద్యార్థుల సమస్యలకు మోక్షం...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 సాక్ష్యం న్యూస్: జిల్లాలోని నూతనంగా నిర్మించబడిన మెడికల్ కళాశాలలో వసతులు లేక గర్ల్స్ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు గత



కొంతకాలంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు.అనే విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పలుమార్లు మెడికల్ కళాశాల వసతి గృహాలను సందర్శించి మెడికల్ కళాశాల విద్యార్థులతో వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న బాయ్స్ ,గర్ల్స్ , హాస్టల్లను వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.హాస్టళ్లకు విద్యుత్ సరఫరా మంచినీటి కనెక్షన్స్ పూర్తి చేసి వారం రోజుల్లో గర్ల్స్ బాయ్స్ హాస్టల్ కి విద్యార్థులను షిఫ్ట్ చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రాణమాసం ఆరంభం.. శుభకార్యాలకు మంచి రోజులు

విశాఖపట్టణం,జూలై2: గురువారంతో ఆషాఢ మాసం వెళ్లిపోయింది. మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ సంవత్సరంలో మాసం తొలిరోజునే శుక్రవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక శుక్రవారం నుంచి కొనసాగే శ్రావణంలో ఎన్నో పర్వదినాలు పలకరించనున్నాయి. నాగుల చవితి, మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మీ వ్రతం, రాఖీ పౌర్ణమి రానున్నాయి. పౌర్ణమి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు జరగనున్నాయి. కృష్ణాష్టమి పర్వదినాలు రానున్నాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందనడంలో సందేహం లేదు.



పూలమార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ పూలమార్కెట్‌కు శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతో మార్కెట్‌కు కొనుగోలుదారుల తాకిడి అధికమైంది. వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రిని కొనుగోలు చేయడానికి నగరం నుంచి మహిళలు అధికసంఖ్యలో వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో అమ్మకాలు జోరుగా ఊపందుకున్నాయి. ఆషాఢమాస ప్రభావంతో ఇప్పటివరకు బోసి పోయిన మార్కెట్ శ్రావణమాస రాకతో వ్యాపారస్తుల్లో నూతనోత్సాహం సంతరించుకుంది. ఇక్కడి ఆలయాల్లో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.



## కరుణ్ నాయర్ ను ఓదార్చిన
# కేఎల్ రాహుల్

భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాట్స్‌మెన్ కరుణ్ నాయర్. కానీ, అతని కెరీర్ ఆ ట్రిపుల్ సెంచరీ తర్వాత అనుకున్న విధంగా సాగలేదు. దాదాపు ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత టెస్ట్ జట్టులోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్‌కు చేదు అనుభవమే మిగిలింది. తాజాగా, జట్టు నుంచి తప్పించిన తర్వాత అతను కన్నీళ్లు పెట్టుకోవడం, అతని చిన్ననాటి స్నేహితుడు కేఎల్ రాహుల్ ఓదార్చడం నెటిజన్లను ఉద్వేగానికి గురి చేస్తోంది. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 2016లో ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ సాధించిన తర్వాత కరుణ్ నాయర్ భారత జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాడు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన అతను, దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలతో మళ్లీ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడం, దేశవాళీలో నాయర్ నిలకడైన ఆటతీరు కనబరచడం వంటి కారణాలతో, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఇంగ్లండ్‌తో జరుగుతున్న ప్రస్తుత టెస్ట్ సిరీస్‌తో భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు.

అయితే, ఈ రీఎంట్రీ కరుణ్ నాయర్‌కు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టుతో బరిలోకి దిగిన కరుణ్ నాయర్, తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి తీవ్ర నిరాశపరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు మాత్రమే చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులోనూ 31, 26 పరుగులతో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేసి కాస్త ఆశలు రేపినా, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 14 పరుగులు చేసి నిష్క్రమించాడు. మూడు టెస్టుల్లో నిలకడగా రాణించలేకపోవడంతో, నాలుగో టెస్ట్ (మాంచెస్టర్) నుంచి కరుణ్ నాయర్‌ను పక్కన పెట్టారు. అతని స్థానంలో యువ బ్యాట్స్‌మెన్ బి. సాయి సుదర్శన్‌కు అవకాశం కల్పించారు. జట్టు నుంచి తప్పించిన తర్వాత కరుణ్ నాయర్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నాడని, అతని చిన్ననాటి స్నేహితుడు, సహచర ఆటగాడు కేఎల్ రాహుల్ అతన్ని ఓదార్చాడని చూపిస్తున్న ఒక ఫొటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ ఫొటో క్రికెట్ అభిమానులను కలచివేసింది. ట్రిపుల్ సెంచరీ చేసిన ఆటగాడికి ఇలాంటి పరిస్థితి రావడంపై చాలా మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఫొటో మాంచెస్టర్ టెస్ట్ సమయంలో తీసింది కాదని, లార్డ్స్ టెస్ట్ సందర్భంగా తీసినదని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఏది ఏమైనా, ఈ ఫొటో కరుణ్ నాయర్ అనుభవిస్తున్న మానసిక సంఘర్షణకు, జట్టులో చోటు కోల్పోవడం వల్ల కలిగిన ఆవేదనకు అద్దం పడుతోంది. ఇప్పటికే మూడు అవకాశాలు వచ్చినా కరుణ్ నాయర్ తనను తాను నిరూపించుకోలేకపోవడంతో, అతని టెస్ట్ కెరీర్ ఇక ముగిసినట్టేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మాజీ క్రికెటర్లు సైతం కరుణ్ నాయర్ స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని అభిప్రాయపడుతున్నారు. ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత వచ్చిన ఈ అవకాశం కూడా సద్వినియోగం చేసుకోలేకపోవడంతో కరుణ్ నాయర్ క్రికెట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ దశలో కేఎల్ రాహుల్ లాంటి సన్నిహితుడు అతనికి అండగా నిలవడం, ఓదార్చడం క్రికెట్ లోని స్నేహబంధానికి నిదర్శనం.

## అన్షుల్‌కు గిల్ కొత్త బంతి అందించడం సబబే

### మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అండగా నిలిచాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో కొత్త బంతిని సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు కాకుండా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు ఇవ్వడాన్ని సమర్థించాడు. గిల్ అలా ఎందుకు చేశాడో తాను అర్థం చేసుకోగలనని వెల్లడించాడు. శుభ్‌మన్ గిల్ చేసిన ఈ తప్పిదంతోనే టీమిండియాకు తీరని నష్టం జరిగిందని పలువురు క్రికెట్ విశ్లేషకులు విమర్శలు గుప్పించారు. వాషింగ్టన్ సుందర్‌తో ఒక్క ఓవర్ వేయకపోవడాన్ని కూడా తప్పుబట్టారు. తొలి ఓవర్‌లోనే అన్షుల్ కంబోజ్ ధారళంగా పరుగులిచ్చాడు. తొలి మ్యాచ్ ఆడుతున్నాననే బెరుకు ఒత్తిడితో అన్షుల్ లైన్ మిస్సవ్వగా.. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మూడు బౌ



ండరీలు బాదాడు. ఆ తర్వాత మరింత స్వేచ్ఛగా ఆడి బాజ్ బాల్ గేమ్ చూపించాడు. తాజాగా ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. శుభ్‌మన్ గిల్‌ను వెనకేసుకొచ్చాడు. 'శుభ్‌మన్ గిల్ కొత్త బంతిని అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే గిల్ ఇలా ఎందుకు చేశాడో నేను అర్థం చేసుకోగలను. అన్షుల్‌కు మంచి మణికట్టు పొజిషన్ ఉంది. అతను బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలడు. మరోవైపు సిరాజ్.. పాత బంతితో కూడా రాణించగలడు. దాంతోనే అన్షుల్‌కు గిల్ కొత్త బంతి అందించాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి బాజ్ బాల్‌కు వ్యతిరేకంగా అన్షుల్ కంబోజ్ మెరుగ్గా బౌలింగ్ చేస్తాడని ఆశించడమే అత్యాశ. అతని మొదటి స్పెల్ నిరాశపర్చింది. కానీ తర్వాత అతను అద్భుతంగా పుంజుకున్నాడు. రేపు(మూడో రోజు ఆట) పరిస్థితులు అనుకూలిస్తే.. అతను మరిన్ని వికెట్లు తీసినా నేను ఆశ్చర్యపోను'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

ఇక రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 46 ఓవర్లలో 2 వికెట్లకు 225 పరుగులు చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్(100 బంతుల్లో 13 ఫోర్లతో 94), జాక్ క్రాలీ (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో శతకాలు చేజార్చుకున్నారు. క్రీజులో ఓలిపోప్(16 బ్యాటింగ్)తో పాటు జోరూట్(0 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ అన్షూల్ కంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీసారు.



## హల్క్ హొగన్ మరణం

### గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి

ఆగ్నేయాసియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులకు బిగ్ షాక్. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన లెజెండరీ రెజ్లర్ హల్క్ హొగన్ 71 ఏళ్ల వయసులో మరణించారు. ఫ్లోరిడా, క్లియర్‌వాటర్‌లోని తన నివాసంలో గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే ఆయన మరణించినట్టు అంతర్జాతీయ మీడియాలో చెబుతోంది. ఈ ఘటన రెజ్లింగ్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన అభిమానులను షాక్‌కి గురయ్యారు. హల్క్ హొగన్ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారని వార్తలు వచ్చాయి. మే 2025లో ఆయన గొంతు, మెడకు సంబంధించిన శస్త్రచికిత్స (ఫోర్-లెవల్ ఎంటీరియర్ సెర్వికల్ డిస్కెక్టమీ అండ్ ఫ్యూషన్) చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ ఆయన కోలుకుంటున్నారని కుటుంబం ప్రకటించింది. ఇటీవల ఆయన కోమాలో ఉన్నారని రుమర్లు వచ్చినప్పటికీ, ఆయన భార్య స్కై డైలీ ఈ ఆరోపణలను ఖండించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా "ఆయన కోమాలో లేరు, ఆయన గుండె చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కోలుకుంటున్నారు" అని ప్రకటించారు. ఇంతలో ఆయన మరణించారనే వార్త అభిమానుల్లో నిరాశను కలిగించింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ యూజీన్ బోలియాగా .1953 ఆగస్టు 11న అమెరికా జార్జియా రాష్ట్రంలోని ఆగస్టాలో జన్మించారు. రెజ్లింగ్ రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన "హల్క్ హొగన్" అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 1970ల నాటికి ఆయన రెజ్లింగ్‌లో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. 1980లలో ఆయన "హల్కమేనియా" అనే ఉత్సాహభరితమైన స్టోరీని క్రియే చేశారు. రెజ్లింగ్‌ను ప్రపంచవ్యాప్త క్రీడగా మార్చారు. ఆయన ఎరుపు, పసుపు రంగుల డ్రెస్‌లు, హ్యాండిల్‌బార్ ముస్తాచ్,అనే ప్రసిద్ధ డైలాగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు.హల్క్ హొగన్ రెజ్లింగ్ రంగంలో అనేక రికార్డులను సృష్టించారు. హల్క్ హొగన్ ఏడు సార్లు ఛాంపియన్‌షిప్ గెలిచారు. మొదటి తొమ్మిది రెజ్ల్‌మేనియా ఈవెంట్‌లలో ఎనిమిదిసార్లు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ఆంద్రే ది జెయింట్, రాండీ సేవేజ్, ది రాక్ వంటి లెజెండ్‌లతో పోరాడిన విషయం రెజ్లింగ్ చరిత్రలో ప్రత్యేకమైనది. 1996లో ఆయన తన "హాలీవుడ్ హల్క్ హొగన్" పేరుతో న్యూ వరల్డ్ ఆర్డర్యాక్షన్‌ను స్థాపించి, తన కెరియర్‌లో కొత్త అధ్యాయం ప్రవేశపెట్టారు. ఈ మార్పు రెజ్లింగ్ రంగంలో భారీ మలుపు తిప్పింది. రెజ్లింగ్ బియోండ్: సినిమాలు మరియు టీవీరెజ్లింగ్‌తోపాటు హల్క్ హొగన్ హాలీవుడ్‌లోనూ తన గుర్తింపు సాధించారు. 1982లో వచ్చిన "రాకీ %×××%" సినిమాలో థండర్‌లిప్స్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకర్షించారు. "నో హోల్డ్స్ బార్డ్", "సబర్బన్ కమాండో", "మిస్టర్ నానీ" వంటి సినిమాల్లో నటించిన ఆయన, తన రెజ్లింగ్ బలాన్ని సినిమాల్లోనూ ప్రదర్శించారు. "హొగన్ నోస్ బెస్ట్" అనే రియాలిటీ టీవీ షోలో తన కుటుంబంతో కలిసి పాల్గొనడం ద్వారా ఆయన ప్రజల మదిలో మరింత స్థిరపడ్డారు. ఈ షో 2005 నుంచి 2007 వరకు ప్రసారం అయ్యింది. హల్క్ హొగన్ తన రెజ్లింగ్ కెరియర్‌లో అనేక విధాలుగా గాయపడ్డారు. ఇవి ఆయన ఆరోగ్యంపై ఎక్కువ ఒత్తిడి తీసుకొచ్చాయి. గత దశాబ్దంలో ఆయన 25 శస్త్రచికిత్సలు చేయించుకున్నారని ఆయన ఒకసారి వెల్లడించారు. అయినా తన ఆరోగ్య సమస్యలను అధిగమించి రెజ్లింగ్ రంగంలో తిరిగి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. 2025లో రియల్ అమెరికన్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ అనే కొత్త వెంచర్‌ను ప్రారంభించి, దాని కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ క్రీడను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆయన ఆసక్తి చూపించారు. హల్క్ హొగన్ మరణించిన రోజున ఉదయం, ఫ్లోరిడాలోని నివాసానికి అత్యవసర సేవల విభాగాలు చేరుకున్నాయి. గుండెపోటు రావడంతో ఆయనను స్ట్రెచర్‌పై ఆస్పత్రికి తరలించగా, అక్కడ ఆయన మరణించినట్టు నిర్ధారణ అయ్యింది.




## చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్

చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ-ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది. చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది.

## నాలుగో టెస్ట్, రెండో రోజు భారత్
# 358 పరుగులకు ఆలౌట్

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్, రెండో రోజు భారత్ 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మాంచెస్టర్ టెస్ట్‌లో మొదటి రోజు రిషబ్ పంత్ గాయపడిన కారణంగా, ఈ రోజు ధ్రువ్ జురేల్ వికెట్ కీపర్ బాధ్యతలు చేపట్టాడు. అయితే అవసరమైతే రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని బీసీసీఐ ముందే చెప్పింది.రెండో రోజు ఆట మొదలైన తరువాత జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి రవీంద్ర జడేజా (20 పరుగులు) వెనుదిరిగాడు. ఈ విధంగా భారత్ టీమ్ 5వ వికెట్ కోల్పోయింది. శార్దూల్ ఠాకూర్ 41 పరుగుల వద్ద (ఆరో వికెట్) ఔట్ అయ్యాడు. దీని తరువాత మొదటి రోజు రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు. తరువాత వాషింగ్టన్ సుందర్ (27 పరుగుల) భారీ షాట్ ఆడి క్రిస్ వోక్స్‌కు చిక్కాడు. ఈ విధంగా భారత్ టీమ్ ఏడో వికెట్ కోల్పోయింది. తరువాత వచ్చిన అన్షుల్ కాంబోజ్ డకౌట్ అయ్యాడు. ఈ క్రమంలోనే రిషబ్ పంత్ అర్ధ శతకం సాధించాడు. అయితే ఆర్చర్ రిషబ్ పంత్‌ను (54 పరుగుల వద్ద) క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రా (4 పరుగులు) పదో వికెట్‌గా వెనుదిరిగాడు. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మరోవైపు ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 5, ఆర్చర్ 3, వోక్స్, డాసన్ చెరో వికెట్ పడగొట్టారు.ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన జాక్ క్రాలీ, డకెట్ దూకుడుగా ఆడారు. బెన్ డకెట్ కేవలం 46 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. మరోవైపు జాక్ క్రాలీ కూడా 73 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే వీరి భాగస్వామ్యాన్ని జడేజా విడదీశాడు. జడేజా వేసిన 32 ఓవర్ చివరి బంతికి స్లిప్‌లో కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి జాక్ క్రాలీ (84 పరుగులు) వెనుదిరిగాడు. మంచి దూకుడుతో ఆడిన బెన్ డకెట్ (94 పరుగులు) వద్ద అన్షుల్ కాంబోజ్ వేసిన బంతిని ఆడి వికెట్ కీపర్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. అన్షుల్‌కు టెస్ట్ కెరీర్‌లో ఇదే తొలి వికెట్ కావడం గమనార్హం. రెండో రోజు ఆట ముగిసే సమయానికి జో రూట్ (11 పరుగులు), ఓలీ పోప్ (20 పరుగులు) చేశారు. ఇంగ్లాండ్ రెండో రోజు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. అంటే ఇంగ్లాండ్ ఇంకా 133 పరుగుల వెనుకంజలో ఉంది.నాలుగో టెస్ట్ మొదటి రోజు ఆడుతున్న సమయంలో బంతి బ్యాట్‌కు తగిలిన తర్వాత కుడి పాదానికి బలంగా తాకడంతో రిషబ్ పంత్‌కు గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో రిషబ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో ఉన్న రిషబ్ పంత్‌ను గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇవాళ అనూహ్యంగా రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు దిగడం, అర్ధ సెంచరీ చేయడం గమనార్హం. మరోవైపు జోఫ్రా ఆర్చర్ లైన్-లెంగ్త్ తో విధ్వంసం సృష్టించాడు. మ్యాచ్ ప్రారంభంలో రాణించినప్పటికీ.. ఆర్చర్ భారత తొలి ఇన్నింగ్స్ లోయర్ ఆర్డర్ లో వికెట్లు తీశాడు. ఆర్చర్ టీమిండియాకు గట్టి షాక్ ఇచ్చాడు. ముఖ్యమైన మూపడు వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రాలను అవుట్ చేసి..ఇంగ్లీష్ జట్టుకు ఊపిరిపోశాడని చెప్పవచ్చు. కాలు నొప్పితో బాధపడుతున్నప్పటికీ బ్యాటింగ్ కు వచ్చిన రిషబ్ పంత్ వికెట్ కీలకమైంది. శార్దూల్ ఠాకూర్ ఔట్ అయిన తర్వాత పంత్ బ్యాటింగ్ కు వచ్చాడు. 17 పరుగులు చేశాడు. తన 37 పరుగుల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. పంత్ క్రీజులో తన సమయాన్ని ఉపయోగించుకున్నాడు. కాలు నొప్పి ఉన్నప్పటికీ పంత్.. పోరాట స్ఫూర్తితో దూకుడు బ్యాటింగ్ కొనసాగింది. ఆర్చర్ బంతికి పంత్ సిక్స్ కూడా కొట్టాడు. ఫైనల్ గా ఆర్చర్ వేసిన బౌల్ కు బౌల్డ్ అయ్యాడు. మాంచెస్టర్ టెస్ట్‌లో, జోఫ్రా ఆర్చర్ భారత ఇన్నింగ్స్‌లో 113వ ఓవర్‌ను బౌలింగ్ చేశాడు. ఈ ఓవర్‌లోని మూడవ బంతిని.. మంచి లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడు. అది ఆఫ్ స్టంప్ దగ్గర నుండి స్వింగ్ అయింది. పంత్ దానిని డిఫెండ్ చేయడానికి ప్రయత్నించడంలో విఫలమైంది. బంతి నేరుగా స్టంప్‌ను తాకింది. బంతి చాలా వేగంగా తగిలి స్టంప్ గాలిలోకి ఎగిరి చాలా దూరం వెళ్లి వెనక్కి పడిపోయింది.

## 15 ఫోర్లు, 7 సిక్సర్లతో
# ఏబీ డివిలియర్స్ ఊచకోత

దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్ 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లాండ్ ఛాంపియన్స్‌తో జరిగిన 8వ ఛాంపియన్స్ తరపున డివిలియర్స్ కేవలం 41 బంతుల్లోనే సెంచరీ చేసి జట్టుకు సులభమైన విజయాన్ని అందించాడు. టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికాకు ఇది



మ్యాచ్‌లో, డివిలియర్స్ తన తుఫాను బ్యాటింగ్‌తో బౌలర్లను ఆశ్చర్యపరిచాడు. దక్షిణాఫ్రికా వరుసగా రెండో విజయం. ఈ మ్యాచ్‌లో ఏబీ డివిలియర్స్ 51 బంతుల్లో 116 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, 7 సిక్సర్లు కూడా ఉన్నాయి. ఈ విధంగా, దక్షిణాఫ్రికా ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా మ్యాచ్‌ను గెలుచుకుంది.మ్యాచ్ గురించి మాట్లాడితే, టాస్ గెలిచిన తర్వాత దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ ఛాంపియన్‌లను నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేయడానికి అనుమతించింది. ఓపెనర్ ఫిల్ మస్టర్డ్ తప్ప, మరే ఇతర ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ కూడా అద్భుతాలు చేయలేకపోయాడు. మస్టర్డ్ 39 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇంకా, మిడిల్ ఆర్డర్‌లో, కెప్టెన్ ఇయోన్ మోర్గాన్ 20 పరుగులు, సమిత్ పటేల్ 24 పరుగులు చేశాడు.దక్షిణాఫ్రికా ఛాంపియన్ల తరఫున వేన్ పార్నెల్, ఇమ్రాన్ తాహిర్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. డ్వేన్ ఆలివర్, క్రిస్ మోరిస్ చెరో ఒక వికెట్ తీసుకున్నారు. ఈ బౌలర్లు ఇంగ్లాండ్ ఛాంపియన్స్ బ్యాట్స్‌మెన్‌ను ఫ్రీ స్ట్రోక్స్ ఆడనివ్వకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు.కేవలం 153 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా జట్టుకు ఎబి డివిలియర్స్ ప్రాణాంతకంగా మారాడు. హాషీమ్ ఆమ్లాతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన డివిలియర్స్ ఇంగ్లాండ్ బౌలర్లకు చెమటలు పట్టించాడు. మరో ఎండ్‌లో ఆమ్లా అతనికి మంచి మద్దతు ఇచ్చాడు. దక్షిణాఫ్రికా విజయానికి హాషీమ్ ఆమ్లా 25 బంతుల్లో 29 పరుగులు అందించాడు. ఆమ్లా తన ఇన్నింగ్స్‌లో మొత్తం 4 ఫోర్లు కూడా కొట్టాడు. ఈ విధంగా, దక్షిణాఫ్రికా కేవలం 12.3 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించింది. బౌలింగ్ గురించి చెప్పాలంటే, ఇంగ్లాండ్ జట్టులో అత్యంత ఖరీదైన బౌలర్ స్టువర్ట్ మేకర్. అతను 3 ఓవర్లలో 37 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీసుకోలేదు. అంతేకాకుండా, అజ్మల్ షాజాద్ 3.2 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చాడు. మిగిలిన బౌలర్లు కూడా చాలా ఖరీదైనవారు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు.

# హరి హర వీరమల్లు' చిత్రంతో మా లక్ష్యం నెరవేరింది : చిత్ర విజయోత్సవ వేడుకలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

– 'హరి హర వీరమల్లు' చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం – సంచలన వసూళ్లతో దూసుకుపోతున్న చిత్రం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురు చూసిన 'హరి హర వీరమల్లు' చిత్రం భారీ అంచనాల నడుమ థియేటర్లలో అడుగుపెట్టింది. జూలై 23 రాత్రి నుంచే ప్రీమియర్ షోలు మొదలయ్యాయి. ధర్మం కోసం పోరాడిన వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ ఒదిగిపోయిన తీరుకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. నటీనటుల అద్భుత నటన, యుద్ధ సన్నివేశాల చిత్రీకరణ, సంగీతం ఇలా ప్రతి విభాగం యొక్క పనితీరుపై ప్రశంసలు కురుస్తున్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొందుతూ.. షో షోకి వసూళ్లను పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో విజయోత్సవ వేడుకను నిర్వహించిన చిత్ర బృందం.. తమ ఆనందాన్ని పంచుకోవడమే కాకుండా, 'హరి హర వీరమల్లు' సినిమాకి బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "నా జీవితం వడ్డించిన విస్తరి కాదు. నా జీవితంలో ఏదీ అంత తేలికగా జరగదు. ఈ సినిమా విడుదల విషయంలోనూ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాను. నా 29 ఏళ్ళ సినీ ప్రయాణంలో నేను ఒక సినిమాని ఇలా ప్రమోట్ చేయడం ఇదే మొదటిసారి. ఈ సినిమా బాధ్యత తీసుకోవడం కూడా ఓ రకంగా ఆనందాన్ని ఇచ్చింది. ఏ సినిమాకైనా భావోద్వేగాలు ముఖ్యం. మనం ఒక సినిమాకి వెళ్ళినప్పుడు మనకి గుర్తుండేది.. మనం ఏ ఎమోషన్ ని ఇంటికి పట్టుకొస్తామని. ఈ చిత్ర కథ మొఘల్స్ కి సంబంధించినది. మనం చదువుకున్న పుస్తకాల్లో ఔరంగజేబు గొప్పతనాన్ని చెప్పారు తప్ప.. అతని దుర్మార్గాన్ని చెప్పలేదు. మొఘల్స్ 200 ఏళ్ళే పాలించారు. చాళుక్యులు, పల్లవులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యం కొన్ని వందల ఏళ్ళు పాలించారు. కానీ, చరిత్రలో మొఘల్స్ గురించే ఎక్కువ ప్రస్తావన ఉంటుంది. మన చరిత్ర రాసిన వాళ్ళు మన రాజులపైన చిన్నచూపు చూశారు. ఔరంగజేబు పాలన సమయంలో హిందూదేశంలో హిందువుగా బ్రతకాలంటే పన్ను కట్టాల్సిన పరిస్థితి ఉండేది. ఆ విషయాన్ని ఈ సినిమాలో నిర్భయంగా ప్రస్తావించాము. నాకు తెలిసిన మార్షల్ ఆర్ట్స్, నాకున్న సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా సమస్యలపై పోరాడేతత్వం.. ఇవన్నీ కలిసి నన్ను ప్రీ క్లైమాక్స్ లో 18 నిమిషాల ఫైట్ ను డిజైన్ చేయడానికి ప్రేరణ ఇచ్చాయి. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఆ ఎపిసోడ్ బాగుందని ప్రశంసించడం నాకు సంతోషాన్ని కలిగించింది. ఈ సినిమా మతాలకు సంబంధించింది కాదు. ఇందులో మంచి, చెడుకి మధ్య జరిగిన యుద్ధాన్ని చూపించాము. ఈ చిత్రం విడుదల విషయంలో రత్నం గారికి అండగా నిలిచిన మైత్రి మూవీ మేకర్స్ కి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈరోజు నేను ఇంత బలంగా నిలబడ్డానంటే నాకు అభిమానులు ఇచ్చిన బలమే కారణం. ఈ సినిమా సాధిస్తున్న కలెక్షన్లు, రికార్డుల కంటే కూడా.. ఈ సినిమా ద్వారా చరిత్రలో దాగి ఉన్న నిజాన్ని చెప్పామనేది ఎక్కువ ఆనందాన్ని కలిగిస్తోంది. శంకరాభరణం సినిమా చూసిన తర్వాత నాకు శాస్త్రీయ సంగీతం పట్ల అపారమైన గౌరవం వచ్చింది. ఒక సినిమా ఏం చేయగలదు అనేదానికి ఇదొక ఉదాహరణ. సినిమా అనేది కథ ఎలా చెప్పాము, ప్రేక్షకుల్లో ఎంత ప్రేరణ కలిగించాము అనేది ముఖ్యం. ఆ పరంగా వీరమల్లు చిత్రం యొక్క లక్ష్యం నెరవేరింది. సాంకేతికంగా కొందరు కొన్ని సూచనలు చేశారు. ఆ విషయాలను రెండో భాగం విషయంలో పరిగణలోకి తీసుకుంటాము. కోహినూర్ కంటే విలువైన జ్ఞానం మన దేశం సొంతం అని ఈ సినిమాలో చూపించాము. హరి హర వీరమల్లులో చరిత్రలో దాగి ఉన్న ఎన్నో వాస్తవాలను చెప్పాము. నా దృష్టిలో అదే నిజమైన విజయం. ఇలాంటి గొప్ప సినిమా తీసిన రత్నం గారికి అండగా నిలబడటం నా బాధ్యతగా భావించాను." అన్నారు. చిత్ర కథానాయిక నిధి అగర్వాల్ మాట్లాడుతూ, "హరి హర వీరమల్లు విడుదలై మంచి స్పందన తెచ్చుకోవడం చాలా చాలా సంతోషంగా ఉంది. సినిమా విడుదలైనప్పటి నుంచి అభినందనలు తెలుపుతూ ఫోన్లు, మెసేజ్ లు వస్తున్నాయి. ఇదంతా పవన్ కళ్యాణ్ గారి వల్లే సాధ్యమైంది. ఈ సినిమా నాకెంతో ప్రత్యేకమైనది. రత్నం గారు, జ్యోతికృష్ణ గారితో పాటు టీం అంతా ఐదేళ్లుగా ఈ సినిమా కోసం కష్టపడ్డారు. ఈ చిత్రం విజయం సాధిస్తుందని మొదటి నుంచి నమ్మాను. మనం మనస్ఫూర్తిగా కష్టపడితే ఖచ్చితంగా ఫలితం లభిస్తుందని హరి హర వీరమల్లుతో మరోసారి రుజువైంది. మా చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు." అన్నారు. చిత్ర సమర్పకులు, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం మాట్లాడుతూ, "సినిమా బాగుందని అందరూ అభినందలు తెలపడం ఆనందాన్ని కలిగించింది. హరి హర వీరమల్లు సినిమా కాదు.. ఇదొక చరిత్ర. ఔరంగజేబు కేవలం తన మతం మాత్రమే ఉండాలని అనుకుంటాడు. అతన్ని ఎదిరించి ధర్మాన్ని రక్షించే వీరుడి కథే ఈ వీరమల్లు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ గారు ఒక సింహంలాంటి యోధుడి లాగా కనిపించారు. ఈ సినిమా కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. ముఖ్యంగా యుద్ధ సన్నివేశాల్లో వీరవిహారం చేశారు. 'ఇది సార్ మేము పవన్ కళ్యాణ్ గారి నుంచి కోరుకునేది' అని అభిమానులు ఫోన్లు చేసి చెప్తున్నారు. కుటుంబ ప్రేక్షకులు కూడా ఈ సినిమాని చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మా కష్టానికి తగ్గ భారీ విజయం లభిస్తుందని ఆశిస్తున్నాను." అన్నారు. చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ మాట్లాడుతూ, "థియేటర్లలో అభిమానులు, ప్రేక్షకుల స్పందన చూసి చాలా సంతోషం కలిగింది. సినిమాని ముగించిన తీరు అద్భుతంగా ఉంది, రెండవ భాగం చూడాలనే ఆసక్తి కలుగుతోందని చాలామంది ఫోన్ చేసి ప్రశంసించారు. చిన్న చిన్న పిల్లలు కూడా సినిమా చూసి ఎంజాయ్ చేస్తున్నారు. ఇది కుటుంబంతో కలిసి చూడాల్సిన సినిమా. పవన్ కళ్యాణ్ గారి సినిమా అంటేనే అందరూ కలిసి చూస్తారు. పవన్ కళ్యాణ్ గారితో ఇలాంటి మంచి సినిమా చేయడం గర్వంగా ఉంది. ఈ సినిమాకి ఇద్దరు హీరోలు.. ఒకరు పవన్ గారు, ఇంకొకరు కీరవాణి గారు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ గారు 18 నిమిషాల ఫైట్ సీక్వెన్స్ ను కంపోజ్ చేశారు. పెద్దగా సంభాషణలు లేకుండా దాదాపు 30 నిమిషాల ఎపిసోడ్ ఉంటుంది. ఆ ఎపిసోడ్ ని కీరవాణి గారు తన సంగీతంతో మరోస్థాయికి తీసుకెళ్లారు. నిధి అగర్వాల్ గారు ఐదేళ్లుగా ఈ సినిమాను నమ్మి నిలబడ్డారు. అలాగే మా డైరెక్షన్ డిపార్ట్ మెంట్ సపోర్ట్ ను మరువలేను. మా నాన్న రత్నం గారు తన మొదటి సినిమా హిట్ అయినప్పుడు ఎంత ఆనంద పడ్డారో.. మళ్ళీ అంతటి ఆనందాన్ని ఇన్నాళ్లకు ఆయన ముఖంలో చూశాను. ఈ సినిమా ఆయనకు ఎంతటి డ్రీం ప్రాజెక్టో ఆ సంతోషంలోనే తెలుస్తోంది. ఈ సినీ ప్రయాణంలో నా భార్య, మా అమ్మ ఇచ్చిన సపోర్ట్ ని ఎప్పటికీ మరచిపోలేము. నాకు ఇంత గొప్ప అవకాశాన్ని ఇచ్చిన పవన్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను." అన్నారు. ప్రముఖ నిర్మాత వై. రవిశంకర్ మాట్లాడుతూ, "పవర్ స్టార్ గారి పవర్ ఏంటో మేము నిన్న విమల్ థియేటర్ సాక్షిగా చూశాను. ఒక్క షో ప్రీమియర్ కే రూ.3.36 కోట్ల షేర్ చేసింది. ఆ నెంబర్ చూసి మేము షాక్ అయ్యాము. మొదటి రోజు వసూళ్ల పరంగా రికార్డు నెంబర్లు చూడబోతున్నాం. అన్ని చోట్లా అద్భుతమైన స్పందన లభిస్తోంది. పవన్ కళ్యాణ్ గారు తెర మీద కనిపిస్తే ఆ ఆనందమే వేరు." అన్నారు. ప్రముఖ నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, "హరి హర వీరమల్లు ఘన విజయం సాధించిన సందర్భంగా రత్నం గారికి మరియు చిత్ర బృంద అందరికీ శుభాకాంక్షలు. అన్ని చోట్లా నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. రికార్డు కలెక్షన్లు చూడబోతున్నాం." అన్నారు.




తారాగణం: పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్, బాబీ డియోల్, సత్యరాజ్, ఈశ్వరి రావు, తనికెళ్ళ భరణి, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, మురళి శర్మ, అయ్యప్ప శర్మ, కబీర్ సింగ్, వెన్నెల కిశోర్, మకరందేశ్ పాండే, కబీర్ బేదీ, సచిన్ కెడేకర్, ఛత్రపతి శేఖర్, దర్శకత్వం: జ్యోతి కృష్ణ , క్రిష్ జాగర్లమూడి నిర్మాత: ఎ. దయాకర్ రావు సమర్పణ: ఎ. ఎం. రత్నం బ్యానర్: మెగా సూర్య ప్రొడక్షన్స్ సంగీతం: ఎం. ఎం. కీరవాణి ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్ కూర్పు: ప్రవీణ్ కె.ఎల్ సాహిత్యం: చంద్రబోస్, పెంచల్ దాస్, చైతన్య కృష్ణ, రాంబాబు గోశాల. విజువల్ ఎఫెక్ట్స్: హరి హర సుతాన్, సోజో స్టూడియోస్, యూనిఫై మీడియా, మెటావిక్స్ కళా దర్శకుడు: తోట తరణి నృత్య దర్శకత్వం: గణేష్, శోభి. స్టంట్స్: శామ్ కౌశల్, టోడర్ లాజారో జుజీ, రామ్ – లక్ష్మణ్, పీటర్ హెయిన్, స్టంట్ సెల్వ, దిలీప్ సుబ్బరాయన్, విజయ్, డ్రాగన్ ప్రకాష్. పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్ క్రియేటివ్ ప్రొడ్యూసర్: హరీష్ పాయ్. ఎక్సుక్యూటివ్ ప్రొడ్యూసర్: అశోక్ కో డైరెక్టర్: కే. రంగనాథ్ కాస్ట్యూమ్ డిజైనర్: ఐశ్వర్య రాజీవ్ స్టిల్స్: వెంకట్ పబ్లిసిటీ డిజైనర్: అనంత్



## ప్రపంచ సినిమా చరిత్రలోనే ప్రప్రథమం

### ఒకేరోజు 15 సినిమాలు ప్రారంభం!!

మూవీ మొఘల్ డాక్టర్ డి.రామానాయుడు తర్వాత అత్యధిక చిత్రాలు నిర్మించిన వ్యక్తిగా, శతాధిక చిత్ర నిర్మాతల్లో రెండవ వాడిగా ఘనతకెక్కిన భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ... ప్రపంచ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఒకేసారి 15 చిత్రాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రపంచ రికార్డుగా నమోదు కానున్న ఈ చారిత్రక ఘట్టానికి హైద్రాబాద్ లోని సారథి స్టూడియో వేదిక కానుంది. సినిమా రంగంతోపాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ ప్రపంచ రికార్డుకు ప్రత్యక్ష సాక్షులు కానున్నారు. మన భారత స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఈ అరుదైన ఘట్టం శ్రీకారం చుట్టుకోనుంది!!

## నా కింగ్డమ్ కు సందీప్ వంగా చీఫ్ ఆర్కిటెక్ట్, గౌతమ్ తిన్ననూరి కొత్త ఆర్కిటెక్ట్ - హీరో విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ క్రేజీ పాన్ ఇండియా మూవీ "కింగ్డమ్" ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. కింగ్డమ్ బాయ్స్ పేరుతో సందీప్ వంగా, విజయ్ దేవరకొండ, డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఈ ప్రమోషన్ కు సంబంధించిన ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ గా





మారాయి. ఈ ఫొటోస్ ను షేర్ చేస్తూ 'నా కింగ్డమ్ ను రూపొందించిన చీఫ్ ఆర్కిటెక్ట్ ఒకవైపు, దాన్ని మరింతగా పెంచుకుంటూ వెళ్తున్న కొత్త ఆర్కిటెక్ట్ మరోవైపు ఉన్నారు..' అంటూ విజయ్ దేవరకొండ పోస్ట్ చేశారు.

సందీప్ వంగా డైరెక్షన్ లో విజయ్ చేసిన అర్జున్ రెడ్డి సినిమా ఎంత సంచలన విజయం సాధించిందో తెలుసు. అలాగే గౌతమ్ డైరెక్షన్ లో రూపొందిన కింగ్డమ్ కూడా అలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. అందుకే కింగ్డమ్ బాయ్స్ పేరుతో వీరిద్దరితో విజయ్ ప్రమోషనల్ యాక్టివిటీస్ చేస్తున్నారు. రేపు కింగ్డమ్ ట్రైలర్ తిరుపతిలో గ్రాండ్ లాంఛ్ కానుంది. ఈ ట్రైలర్ కోసం మూవీ లవర్స్ వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

## FISM 2025లో ఉత్తమ మ్యాజిక్ క్రియేటర్ అవార్డును గెలుచుకుని చరిత్ర సృష్టించిన సుహానీ షా

ఇటలీలోని టురిన్‌లో జరిగిన FISM వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ మ్యాజిక్ 2025లో ఉత్తమ మ్యాజిక్ క్రియేటర్ అవార్డును సుహానీ షా గెలుచుకున్నారు. తద్వారా భారతదేశం నుంచి ఈ అవార్డుని అందుకుని చరిత్ర సృష్టించారు. ప్రపంచ మ్యాజిక్ కమ్యూనిటీకి ఎంతో గర్వకారణమైన ఈ అవార్డుని సుహానీ షా అందుకుని తన పేరును చరిత్రలో లిఖించుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు భారతీయ మెజీషియన్లకు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిజిటల్ క్రియేటర్లకు కూడా ఒక మైలురాయి విజయానికి ప్రతీకగా నిలుస్తుంది.

'ఒలింపిక్స్ ఆఫ్ మ్యాజిక్' అని పిలువబడే FISM (ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డెస్ సొసైటీస్ మ్యాజిక్స్) ప్రపంచవ్యాప్తంగా మెజీషియన్లకు అత్యంత ప్రతిష్టాత్మక వేదిక. ఇందులో షా విజయం సంచలనాత్మకం. ఈ విభాగంలో గెలిచిన మొదటి భారతీయురాలు మాత్రమే కాకుండా ఈ స్థాయిలో గౌరవించబడిన కొద్దిమంది మహిళలలో ఆమె ఒకరిగా ఉన్నారు.



50 కంటే ఎక్కువ దేశాల నుండి 2,500 మందికి పైగా మెజీషియన్లు పాల్గొన్న ఈ పోటీలో జాక్ రోడ్స్, జాసన్ లడాన్యే, మొహమ్మద్ ఇమాని వంటి వారు పోటీలో ఉన్నారు. అయినప్పటికీ సుహానీ షా నేర్పు, నైపుణ్యం అక్కడి షో నిర్వాహకుల్ని, ఈవెంట్ న్యాయమూర్తులను ఆకర్షించింది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రాం, టిక్ టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకుని వండర్లు క్రియేట్ చేస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్లను గౌరవించడానికి FISM 2025లో డిజిటల్ మ్యాజిక్ అనే కొత్త కేటగిరీని ప్రవేశపెట్టింది. యూట్యూబ్‌లో 4.5 మిలియన్లకు పైగా, ఇన్ స్టాగ్రాంలో 2.1 మిలియన్లకు పైగా ఫాలోవర్లతో సుహానీ దూసుకుపోతోన్నారు.ఆమె ప్రదర్శనలు భావోద్వేగపరంగా అందరినీ కదిలిస్తుంటాయి. మేధోపరంగా ఆకర్షణీయంగా ఉంటాయి. ప్రైజెంటర్ ఐఫోన్ పాస్‌కోడ్‌ను బహిర్గతం చేయడం, లైవ్ ఈవెంట్‌లో మరొకరి రహస్య ప్రేమను వెలికితీయడం వరకు షా తన మ్యాజిక్‌తో సరిహద్దులను దాటుతూనే ఉన్నారు.

జనవరి 29, 1990న రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో జన్మించిన సుహానీ షా ప్రయాణం అసాధారణమైనది. మార్వాడీ కుటుంబం నుండి వచ్చిన ఆమె గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏడు సంవత్సరాల వయసులో వేదికపైకి అడుగుపెట్టింది. మెజీషియన్ అయిన తన తండ్రి నుండి తిరుగులేని మద్దతుతో చదువుని మధ్యలోనే వదిలేసి తన కలను నెరవేర్చుకునేందుకు పూర్తి సమయాన్ని కేటాయించారు.
సుహానీ గోవాలో హిప్నోథెరపీ కేంద్రాన్ని ప్రారంభించి సక్సెస్ అయ్యారు. కానీ ప్రత్యక్ష ప్రదర్శన పట్ల ఆమెకున్న మక్కువ చివరికి ఆమెను మెజీషియన్ వైపు తిరిగి తీసుకువచ్చింది. ఆమె రచించిన 'అన్లీష్ యువర్ ఇన్నర్ పవర్' స్వీయ-ఆవిష్కరణ, సాధికారతకు సంబంధించిన ఈ ప్రయాణాన్ని చెబుతుంది. ఇలాంటి చారిత్రాత్మక విజయం తరువాత సుహానీ షా మాట్లాడుతూ.. 'FISM వంటి వేదికపై గుర్తింపు పొందడం ఆనందంగా ఉంది. ఇది నా ఇన్నేళ్ల కృషికి దక్కిన ఫలితం. అంతే కాకుండా పురాతన మ్యాజిక్ కళను ఆధునికంగా, అందుబాటులోకి తీసుకురావడానికి ఓ వేదికగా మారింది' అని అన్నారు.
పురుషులే ఈ కళలో రాణిస్తుంటారన్న వాదనను షా కొట్టి పారేశారు. FISMలో గత గ్రాండ్ ప్రిక్స్ విజేతలలో షిన్ లిమ్, ఎరిక్ చియెన్, యుహో జిన్ వంటి దిగ్గజాలు ఉన్నారు. ఈ ఎలైట్ గ్రూప్‌లో సుహానీ షా చేరికతో ప్రపంచ వేదికలపై భారతీయ కళాకారుల ప్రాతినిధ్యాన్ని కూడా విస్తృతం చేసినట్టు అయింది. డైనమో, క్రిస్ రామ్సే, మైఖేల్ అమ్మర్, జేవియర్ మోర్టిమర్ వంటి జ్యూరీ మెంబర్ల సమక్షంలో సుహానీ విజయం సాధించడం విశేషం.

## మేఘాలు చెప్పిన ప్రేమ కథ' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఆగస్ట్ 22న వస్తోంది. మీ అందరికీ నచ్చుతుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నరేష్ అగస్త్య

యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్




లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 22న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.
ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిడం ఆనందంగా వుంది. ఆగస్టు 22న సినిమా రిలీజ్ అవుతుంది. నిర్మాత ఉమా గారికి థాంక్యూ సో మచ్. నన్ను ఒక కొడుకులా చూసుకున్నారు. విపిన్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. తనతో వర్క్ చేయడం నాకు ఎంతో నచ్చింది. జస్టిన్ మ్యూజిక్ లో పనిచేయడం నా డ్రీమ్. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. మోహన్ గారు నా మెంటర్. చాలా అద్భుతంగా సినిమాని తీశారు. హీరో కంటే అందంగా ఉండే కామియో కావాలి. అందుకే వెతికి వెతికి రాజాని పట్టుకున్నారు(నవ్వుతూ). తను నాకు మంచి స్నేహితుడు. రబియా చాలా అద్భుతంగా నటించింది. వెరీ బ్యూటీఫుల్ క్లీన్ ఫిలిం ఇది. సినిమా ఆగస్టు 22న వస్తుంది. చాలా మంచి సినిమా. తప్పకుండా చూడండి'అన్నారు

ప్రొడ్యూసర్ ఉమాదేవి కోట మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాలో పనిచేస్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వెరీ నైస్ అండ్ క్లీన్ ఫ్యామిలీ మూవీ ఇది. మంచి ఎమోషన్స్ ఉంటాయి. మీరందరూ ఆదరిస్తే మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. మీ అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'అన్నారు

హీరోయిన్ రబియా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా ఫస్ట్ డైరెక్టర్ ధనుష్ గారికి థాంక్యూ. ఆయన వల్లే నేను ఇప్పుడు ఈ స్థానంలో నిలుచున్నాను. ఈ సినిమా అవకాశం ఇచ్చిన నిర్మాత ఉమా గారికి, దర్శకుడు విక్రమ్ గారికి థాంక్యూ సో మచ్. నరేష్ లవ్లీ కో స్టార్. తనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. చాలా మంచి ఎంటర్టైనర్ ది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు

డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాము. చాలా ఎఫర్ట్ పెట్టాము. అన్ని కుదిరాయని కనిపిస్తుంది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము, ఆగస్ట్ 22న మీ ముందుకు వస్తున్నాము. తప్పకుండా ఈ సినిమాను చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను
యాక్టర్ రాజా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా వారికి చాలా థాంక్యూ. నిర్మాత ఉమా గారు చాలా ప్యాషన్ తో ఈ సినిమాని రూపొందించారు. విపిన్ ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. చాలా క్లియర్ విజన్ తో డైరెక్టర్. మోహన్ కృష్ణ గారు మా అందరిని చాలా డిఫరెంట్ గా చూపించారు. నరేష్ తో వర్క్ చేయడం చాలా ఆనందం ఇచ్చింది. ఆగస్టు 22న సినిమా వస్తుంది. తప్పకుండా చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'అన్నారు

## తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ

చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు– కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు– సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు– సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756